ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 25, సెప్టెంబర్ 2026 16 పేజీలు

## ప్రాధాన్యతా రంగాలకు రుణాలు వేగంగా మంజూరు చేయాలి



16లో..

2 లో..



## ఆయిల్‌ఫెడ్‌కి హైకోర్టులో

# చుక్కెదురు !?

- సత్యంబాబు టెర్మినేషన్‌పై తాత్కాలిక సస్పెన్షన్
- ముందస్తు నోటీస్ ఇచ్చితీరాలన్న న్యాయస్థానం
- సహజ న్యాయసూత్రాల ఉల్లంఘనగా పిటిషనర్ వాదన
- నవంబర్ 3 వ తేదీ దాకా అధికారిక ఉత్తర్వులపై నిషేధం
- ఈ సస్పెన్షన్ అధికారుల చట్టబద్ధ చర్యలకు అడ్డుకాబోదు
- సమాఖ్యకు నోటీస్ జారీ
- కౌంటర్ వేయాలని ఆదేశం
- మద్దినేని వెంకట్ తాజా విజ్ఞప్తికి ప్రాధాన్యత

అశ్వారావుపేట/ప్రభాతవార్త: మూడు దశాబ్దాల కాలానికి పైగా ముడి పామాయిల్ కలెక్షన్ ఏజంటుగా సేవలందిస్తున్న చెలికాని సత్యనారాయణ (సత్యంబాబు) ని పోయిన ఆగష్టు నెల 27న అకస్మాత్తుగా ఈ విధులనుంచి టెర్మినేట్ చేసింది... తెలంగాణా ఆయిల్‌ఫెడ్. సిఆర్‌నెంబర్: ఓపిడి/ఎఫ్ఎఫ్‌బి కలెక్షన్ సెంటర్/673/2023..2024 తేది:27.08.2026 పై సత్తుపల్లి, ముదిగొండ,వైరా,కురవి,తొర్రూర్, మెహబూబాబాద్ కలెక్షన్ సెంటర్లకు..

- గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు
- భక్తుల భద్రతే లక్ష్యం
- ట్రాఫిక్‌కు ప్రత్యేక ప్రణాళిక
- నిమజ్జన వేళ నిబంధనలు తప్పనిసరి
- కరకట్ట వద్ద టపాసులకునో
- బారికేడ్లు దాటితే చర్యలు
- శోభాయాత్రకు రూట్ మ్యాప్
- అప్రమత్తంగా రెస్క్యూ బృందాలు
- ప్రశాంతంగా నిమజ్జనం.. పోలీసుల పర్యవేక్షణ
- గణేష్ నిమజ్జనానికి పటిష్ట భద్రత





## కరకట్టపై ఖాకీ పహారా

2వ పేజీలో...

భద్రాచలం, సెప్టెంబరు 24(ప్రభాతవార్త): భద్రాచలం కరకట్ట వద్ద జరగనున్న గణేష్ నిమజ్జనానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తెలిపారు. గురువారం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నిమజ్జనంలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కరకట్ట వద్ద పోలీసు బందోబస్తు, బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ డైవర్షన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. గజ ఈతగాళ్ల, రెస్క్యూ, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు.

## సబ్ కలెక్టర్ కోర్టుకి

# వెనకకుంట పంచాయితీ



16లో..

- వెనక కుంట చెరువు పై రైతులతో చర్చించిన సబ్ కలెక్టర్
- రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్

సత్తుపల్లి, ప్రభాతవార్త :

సత్తుపల్లి మండలం పాకలగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురంలో తాత ముత్తాతల నుంచి ఉన్న వెనక కుంట భూభాగం విషయంలో రెండు రాష్ట్రాల కు చెందిన రైతుల లో వివాదం నెలకొంది. ఈ చెరువు పూర్తి తెలంగాణ రాష్ట్ర భూభాగంలో నెలకొని ఉంది. రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉండటంవల్ల..

# కరకట్టపై ఖాకీ పహారా





మొదటి పేజీ తరువాయి..

భద్రాచలం బ్రిడ్జి- యుబిసెంటర్- బస్టాండ్- అంబేద్కర్ సెంటర్–కూనవరం రోడ్–డిగ్రీ కాలేజ్–కరకట్ట–నిమజ్జన పాయింట్ మార్గంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించనున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జన పాయింట్‌కు వచ్చే వాహనాలను నిర్దేశిత ప్రాంతాల్లోనే పార్కింగ్ చేయాలని సూచించారు.

నిమజ్జన ప్రాంతంలో టపాసులు కాల్చడం పూర్తిగా నిషేధమని ఎస్పీ స్పష్టం చేశారు. నదిలోకి ప్రమాదకరంగా దిగడం, బారికేడ్లు దాటడం, నిషేధిత ప్రాంతాల్లో నిలబడటం చేయరాదన్నారు. శోభాయాత్ర నిర్వాహకులు, భక్తులు పోలీసుల సూచనలు, భద్రతా నిబంధనలు పాటించి నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు. పరిశీలనలో డీఎస్పీ అరుణ్‌కుమార్‌తో పాటు పోలీసు, రవాణా, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫెడ్‌కి హైకోర్టులో చుక్కెదురు !?

మొదటి పేజీ తరువాయి..

సంబంధించి ఈ తొలగింపు ఉత్తర్వులిచ్చారు. దీంతో బాధిత సత్యంబాబు రిట్‌పిటిషన్ నెంబర్:31459/2026 ద్వారా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.,ఐఎ లో 03.11.2026 తేదీ దాకా ఆ టెర్మినేషన్ ఆర్డర్‌ని న్యాయస్థానం సస్పెన్షన్లో ఉంచింది. దీనిపై పిటిషనర్ తరఫు న్యాయవాది జానకి బలమైన వాదనలు వినిపించారు. సత్యంబాబుతో ఫెడరేషన్ కుదుర్చుకున్న మునుపటి ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్ట్ ఎగ్రిమెంట్లను ఫెడరేషన్ ఏకపక్షంగాను., అందులోని నిబంధనలకు కట్టుబడకుండాను., నిబంధనలను ఉల్లంఘించిందని అభ్యంతరం చెప్పారు. ఈ సందర్భంగా ఆమె "వర్ల్‌పూల్ కార్పొరేషన్ వర్సెస్ రిజిస్టర్డ్ ఆఫ్ ట్రేడ్‌మార్క్స్ (1998)8.. ఎస్ సి సి 1:ఎ ఐ ఆర్ 1999 ఎస్ సి 32'' అలానే.,"ఉత్తర్‌ప్రదేశ్ పవర్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్ వర్సెస్ విఎస్‌సిజి పవర్ ఇండస్ట్రీస్ సొల్యూషన్స్ లిమిటెడ్ (20221)ఎస్‌సి 15" కేసుల్లో ఇదివరలో సుప్రీంకోర్టు ఇచ్చిన కొన్ని కీలక ఫైండింగ్స్‌ని పిటిషనర్ అడ్వకేట్ "సైటేషన్‌గా" పొందుపరిచారు. ఈ రెండు తీర్పుల్లోనూ అత్యున్నత న్యాయస్థానం ఇలా చెప్పింది " తగిన సందర్భాల్లో ఒక రిట్‌పిటిషన్ని స్వీకరించి విచారించకుండా.. మరొక ప్రత్యామ్నాయ పరిష్కారం అందుబాటులో ఉన్నదని హైకోర్టులు సూచించరాదు. రిట్‌పిటిషన్ అనేది ఒక వ్యక్తి తన ప్రాథమిక హక్కుని కాపాడుకోడానికీ లేదా వాటి అమలు కోరుతూ హైకోర్టును ఆశ్రయించడానికీ చట్టబద్ధంగా అనుసరించే న్యాయ ప్రక్రియ. అంతే కాదు ఎక్కడైతే సహజ న్యాయసూత్రాల ఉల్లంఘన జరుగుతుందో., ఎక్కడైతే ప్రశ్నార్థక(ఇంపంగ్‌నెడ్ ఆర్డర్స్) ఉత్తర్వులు వెలువడతాయో.,ఏదేని ప్రాసెసింగ్ న్యాయసంబంధమైనది కాదో.,ఇలాటి అధికార పరిధులు దాటిన సంఘటనలపై చట్టపరిధిలో వ్యక్తులు విధిగా న్యాయస్థానాల్లో ఛాలెంజ్ చేయవచ్చు". ఇదీ పై రెండు కేసుల్లో సుప్రీంకోర్టు కామన్‌గా ఇచ్చిన ఫైండింగ్. పిటిషనర్ సత్యంబాబు కౌన్సిల్ జానకి ఈ సైటేషన్‌ని ప్రధానంగా కోడ్ చేయగా., న్యాయస్థానం దీనిపై దృష్టిసారించింది. "ప్రైమాఫసీ" ఉన్నదని అంగీకరిస్తూ కనీస ముందస్తు నోటీసులేవీ ఇవ్వకుండానే.,న్యాయమైన అవకాశాలు అందించకుండానే ఏకపక్షంగా టెర్మినేట్ చేయడం తగదని కోర్ట్ అభిప్రాయపడింది. దీంతో తాత్కాలిక సస్పెన్షన్ విధించింది. నవంబర్ 3 తేదీ దాకా ఇది అమలులో ఉంటుంది. ఆరోజున ఫెడరేషన్ వారిని కౌంటర్ వేయాల్సిందిగా ఆదేశించారు. ఐతే ఆర్డర్ చివర్లో కోర్ట్ వారు ఆసక్తికర ఆదేశాన్ని పొందుపరిచారు. ఈ టెంపరరీ టెర్మినేషన్ సస్పెన్షన్ ఆర్డర్ అనేది 2 వ ప్రతివాది..తాను తీసుకోబోయే ఏదేని "చట్టబద్ధ" చర్యలకు విఘ్నంగా నిలవబోదన్నారు. అంటే ఈ పదం వల్ల.. ఇప్పటిదాకా అంతా అనుకుంటున్నట్లు సత్యంబాబుని తీసేసింది..,అగ్రజుల అనుచరులకు విచ్చలవిడిగా కలెక్షన్ సెంటర్లను కట్టబెట్టడానికే అంటూ వస్తున్న వార్తలకు లేదా నిజంగా అలాంటి ఆలోచనే ఉంటే అలాటి చర్యలకు లీగల్‌గా గండి పడినట్లే. ఎందుకంటే నామినేషన్ పద్ధతిలో ఫలహారాల మాదిరి సెంటర్లను పంచిపెట్టడం "చట్టపరిధి కాదు". ఇదిగో ఇక్కడే ఈ సందర్భంగా యాధృచ్ఛికంగా గురువారం సాయంత్రం హైద్రాబాద్ ఆయిల్‌ఫెడ్ హెడ్డాఫీస్‌లో ఓ ఆసక్తికర పర్యవసానం జరిగింది. అటు రాజకీయ ఇటు వ్యవసాయ రంగంలో ప్రముఖులుగా పేరుబడ్డ మద్దినేని వెంకట్, ఆయనతో పాటుగా యువ నాయకులు బండి భాస్కర్ లు రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసి ఒక వినతి పత్రం అందించారు. ముడిపామాయిల్ కలెక్షన్ సెంటర్లను క్రమపద్ధతిలో చట్టబద్ధంగా నడిచేలా ఆదేశించాలని.,ఫెడరేషన్ ఉద్యోగులే నేరుగా ఈ గురుతర బాధ్యతలు స్వీకరించాలని.,ఎలక్ట్రానిక్ వేమెంట్ నిక్కచ్చిగా ఉండాలని.,సిసి కెమేరాలు,జిపిఎస్ వంటి అధునాతన విధానాలమలుకావాలని.,రైతుల వారీగా ఫ్రూట్ క్వాలిటీ.,తేదీలు.,సమయం.,వాహన వివరాల నమోదు లో నిర్లక్ష్యం వహించరాదనీ.,కలెక్షన్ సెంటర్లలో నీళ్ళు బురద కొట్టకుండా చూడాలని.,సెంటర్లనుంచి గరిష్ఠంగా 24 గంటల్లోపు ప్రాసెసింగ్ యూనిట్లకు చేరాలని., ఇలా మొత్తం 10 సూచనలతో కూడిన విజ్ఞప్తిని తుమ్మల ముందుంచగా.,ఆయన దానిపై "ప్లీజ్ ఎగ్జామిన్ అండ్ టేక్ ఇమ్మీడియట్ ఏక్షన్" అని ఎపిసికి ఎండార్స్ చేశారు. దీన్ని తిరిగి ఆయిల్‌ఫెడ్ ఎండికి కూడా ఇవ్వడం జరిగింది. సత్యంబాబు ఎపిసోడ్‌లో మద్దినేని మ్యాటరేమిటా అనుకోవచ్చు. లేదు లేదు..దీనికీ దానికీ లింకుంది. సత్యంబాబు హైకోర్టునుంచి పొందిన సెస్పెన్షన్ ఆర్డర్ చివర్లో 2 వ ప్రతివాది "చట్టబద్ధ చర్యలు తీసుకోవచ్చు" అని కూడా ఓ చిన్న వెసులుబాటు ఇచ్చారు. ఈ నేపథ్యంలో మద్దినేని వెంకట్, బండి భాస్కర్‌ల విజ్ఞప్తిలో కలెక్షన్ సెంటర్లను "ఆయిల్‌ఫెడ్ సిబ్బందే" నిర్వహించమని కోరారు కదా. మరి ఈ పరిస్థితుల్లో సత్యంబాబు నుంచి ఆపిన సెంటర్లలోని ఫ్రూట్‌ని ఫెడరేషన్ వారే నేరుగా కలెక్ట్ చేసి ఫ్యాక్టరీలకు పంపే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే సత్యంబాబు ఆర్డర్‌తో అడ్డగోలుగా నామినేషన్ మీద ఫలహారాలు పంచే అవకాశం దాదాపు పోయినట్లే. అందువల్ల మద్దినేని సూచనలే అమల్లోకి రావచ్చు. ఫెడరేషన్లే కలెక్షన్స్ మొదలెడితే ఇక అక్రమాలకు తావుండదు కదా.

## జూనియర్ కెమిస్టుల డిప్యుటేషన్లు నిలిపివేయాలి

**కార్మికులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి: ఏఐటీయూసీ**

**రుద్రంపూర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**

సింగరేణి క్వాలిటీ విభాగంలో జూనియర్ కెమిస్టులకు ఇస్తున్న డిప్యుటేషన్లను వెంటనే నిలిపివేయాలని ఏఐటీయూసీ కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి జక్కుల గట్టయ్య డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా సుమారు 16 మంది జూనియర్ కెమిస్టులను ఇతర ఏరియాలకు డిప్యుటేషన్‌పై పంపడం సరికాదని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిప్యుటేషన్ల వల్ల ఉద్యోగులపై అదనపు పని భారం పడటంతో పాటు కుటుంబ జీవనం, పిల్లల చదువులపై ప్రభావం పడుతోందన్నారు. ఇటీవల ఏరియా మారిన ఉద్యోగులకు నెల రోజులు కూడా పూర్తికాకముందే తిరిగి డిప్యుటేషన్లు ఇవ్వడం సమంజసం కాదన్నారు. మహిళా ఉద్యోగుల కుటుంబ పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. డిప్యుటేషన్ల విషయంలో పారదర్శక విధానం పాటించాలని, కక్షసాధింపు ధోరణిని విడనాడాలని గట్టయ్య డిమాండ్ చేశారు. జూనియర్ కెమిస్టుల డిప్యుటేషన్లను వెంటనే రద్దు చేయకపోతే కార్మికుల పక్షాన ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## వయోవృద్ధుల గౌరవం, భద్రతకు వారోత్సవాలు

**అక్టోబర్ 1 వరకు ప్రత్యేక కార్యక్రమాలు: డీఆర్వో పద్మావతి**



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు వయోవృద్ధుల సంరక్షణ, సాధికారత వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి లెనినా తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. పద్మావతి సీనియర్ సిటిజన్లతో కలిసి వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. వృద్ధాశ్రమాల్లో శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె సూచించారు. పోలీస్ స్టేషన్లలో వయోవృద్ధుల సంక్షేమ చట్టంపై అవగాహన బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ నెల 25న వృద్ధులకు ఆరోగ్య శిబిరాలు, 26న జిల్లాలోని ఆరు వృద్ధాశ్రమాల్లో వసతులు, రికార్డుల తనిఖీ, 28న సైబర్ మోసాలు, ఓటీపీ, యూపీఐ, బ్యాంకింగ్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 29న విద్యాసంస్థల్లో తరాల మధ్య అనుబంధ కార్యక్రమాలు, 30న యోగా, ప్రాణాయామం, వాకథాన్, ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేపట్టనున్నారు. అక్టోబర్ 1న జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహించి వయోవృద్ధులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను సన్మానించనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ ఎన్నికలకు 31 మంది నామినేషన్లు

**35 మందికి ఫారాలు.. 31 మంది దాఖలు**

**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారత రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. ఎన్నికల అధికారిగా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జె. సునితను నియమించారు. ఈ నెల 24 వరకు 35 మంది అభ్యర్థులు నామినేషన్ ఫారాలు పొందగా, 31 మంది నామినేషన్లు దాఖలు చేశారు. నిబంధనల ప్రకారం ఒక్కో అభ్యర్థి రూ.10 వేల నాన్‌రిఫండబుల్ డిపాజిట్ చెల్లించారు. ప్రతి నామినేషన్‌కు రెడ్‌క్రాస్ సొసైటీకి చెందిన ఇద్దరు సభ్యులు మద్దతుదారులుగా సంతకాలు చేశారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల అధికారి పర్యవేక్షణలో పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. తదుపరి నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా ప్రచురణ తదితర ప్రక్రియలు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం కొనసాగుతాయని ఎన్నికల అధికారి జె. సునిత తెలిపారు.

## వైద్య సహాయ వాహనాల్లో అధికారుల తనిఖీలు

**సువర్ణ సమయంలోనే బాధ్యులను చికిత్సలయాలకు చేర్చాలి**

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 24(ప్రభాతవార్త):**



పేదల అత్యవసర వైద్య రవాణా(అంబులెన్స్) వాహనాల్లో ఆకస్మిక తనిఖీలు అధికారులు గురువారం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యాలయం క్వాలిటీ కంట్రోల్ ఆఫీసరు ఫకీర్దాస్. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజరు షేక్ నజీరుద్దీన్ పర్యవేక్షణలో అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందిన 108, 102 వాహనాల్లో పలు రికార్డులను తనిఖీ చేశారు. అత్యవసర వైద్య పరికరాలు(బీపీ మానిటర్లు, ఆక్సిజన్ సిలిండర్లు మొదలైనవి). మందుల నిల్వలు. వాటి కాలపరిమితులను క్షుణ్ణంగా పరిశీలించారు. తక్షణ అత్యవసర వైద్య చికిత్సలకు సువర్ణ సమయంలోనే బాధ్యులను చికిత్సలయాలకు చేర్చాలని. బాధ్యత పరమైన విధి నిర్వహణలో ప్రతిక్షణం సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచనలిచ్చారు. సిబ్బంది సేవలుపై అరా తీసి. సంతృప్తి వ్యక్తపరిచారు. 102, 108 వాహన సదుపాయాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ తనిఖీ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమన్వయకర్త మనోహర్,108 ఈఎంటి కళాధర్,102 కెప్టెన్ సాయి,108 పైలెట్ పరంకుశం రాజా తదితరులు ఉన్నారు.

# గంజాయి అక్రమ రవాణా నిందితుడి ఆస్తుల జప్తు:సిఐ

**పినపాక ప్రభాతవార్త**

నిషేధిత గంజాయిని అక్రమంగా కొనుగోలు చేసి రవాణా చేస్తూ పట్టుబడిన నిందితుడి ఆస్తులను, అతని భార్య బ్యాంక్ ఖాతాను ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా జప్తు చేసినట్లు స్థానిక ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు తెలిపిన వివరాల ప్రకారం ఆగష్టు 28,2025న ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు నెంబర్ 136/2025,గ్/ళ్లీ 8(డి) ్ర/( 20()()(డి),27(తి), 29 ్ర విదిశిళీ త్మ్రి1985 కేసులో నిందితుడు అయినా పల్లపు రఘు అక్రమ గంజాయి రవాణా వలన సంపాదించినట్లు గుర్తించిన ఆస్తులపై ఆర్థిక దర్యాప్తు చేపట్టిన్నాట్లు తెలిపారు. దర్యాప్తులో భాగంగా నిందితుడి పేరుతో ఉన్న రెండు



కార్లు, ఒక మోటార్ సైకిల్, అలాగే అతని భార్యకు సంబంధించిన బ్యాంక్ ఖాతాను చెన్నై కాంపిటెంట్ అథారిటీ తో ఫ్రీజింగ్ ఆర్డర్ పొందిన అనంతరం, గౌరవ న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు జప్తు చేసినట్లు సిఐ వెల్లడించారు. జప్తు చేసిన ఆస్తులు, బ్యాంక్ ఖాతా విలువ మొత్తం సుమారు 21,15,907 రూపాయలగా ఉన్నట్లు తెలిపారు. ఆస్తులు జప్తు చేయబడిన నిందితుడి వివరాలు పల్లపు రఘు, తండ్రి ఎల్లయ్య, వయస్సు 35 సంవత్సరాలు, వృత్తి కారు డ్రైవర్, స్వస్థలం మండేపల్లి గ్రామం, చిన్నకోడూర్ మండలం, సిద్దిపేట జిల్లా అని, ప్రస్తుతం ఉప్పల్, హైదరాబాద్‌లో నివాసంగా ఉన్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ కొనుగోలు, రవాణా వంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలతో పాటు, నేరాలతో సంపాదించిన ఆస్తులను గుర్తించి వాటిని సైతం జప్తు చేసేందుకు నిరంతరం చర్యలు చేపడుతున్నట్లు సిఐ వెంకటేశ్వరావు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడిని అరెస్టు చేయడమే కాకుండా, నేరం చేసి సంపాదించిన ఆస్తులను గుర్తించి జప్తు చేసేలా సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టిన ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరావు, ఎస్ఐ సురేష్, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఊరేగింపులు , నిమజ్జనం



**తల్లాడ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**

తల్లాడ మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ముగింపు రోజు భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు అన్నదానాల





కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు లడ్డు పాటకు తల్లాడ లో ఈసారి చౌదరి నగర్ లో లక్ష రూపాయలు పలకడం నిమజ్జనం సందర్భంగా భక్తి పాటలు బదులు ఆయా పార్టీల నాయకులు పాటలు పెట్టుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు వాసవి కళ్యాణ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నంబూరు మోహన్ రావు ప్రారంభించగా ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ గుర్రం శేషగిరిరావు జవాజి నగేష్ అనుమోలు సర్వేశ్వరరావు సతీష్ మిట్టపల్లి కృష్ణ మణికంఠ నంబూరి బాబు గుర్రం గుణాకర్ వేమిశెట్టి వెంకటేశ్వరరావు వేమిసెట్టి నాగన్న కాపా సుధాకర్ పాల్గొన్నారు బస్టాండ్ ఎదురుగా నిర్వహించిన కార్యక్రమ లో తాళ్లూరి వేలాద్రి అన్నదాన కార్యక్రమాని కి విర్నాళ అందజేయగా కుటుంబ సభ్యుల్ని సన్మానించారు అలాగే తల్లాడ కు చెందిన మాజీ వి డి సి కమిటీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి వేలంలో లడ్డు దక్కించుకున్నారు నారాయణపురం నుండి వీర మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు కోలాటాలతో బాణాసంచా కాల్చుకుంటూ భక్తులు వర్షంలో సైతం పాల్గొన్నారు ఏది ఏమైనా ఈ ఏడాది గణేష్ విగ్రహాల సంఖ్య ఎల్ ని ఓ ప్రభావం వల్ల తగ్గగా విగ్రహాలు ఏర్పాటు చేసిన వద్ద ఆధిపత్య పోరులో ఘనంగానే నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు మండలంలో ఎక్కడ వివాదాలు లేకుండా శాంతియుతంగానే ముగించారని చెప్పవచ్చు

## డ్రైయినేజీలో పడి వృద్ధుడు మృతి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**



శంకరగిరితండాలో వినాయక మండపం వద్ద అన్నదానంకు వెళ్లి ఓ వృద్ధుడు అనంతలోకానికి వెళ్లాడు. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని శంకరగిరితండా గ్రామానికి చెందిన తేజావత్ బాలా (60) అనే వృద్ధుడు బుధ వారం రాత్రి గ్రామంలో వినాయక మండపం వద్ద అన్నదానం జరుగుతుండుగా వెళ్లి భోజనం చేసి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ప్రమాదవశాత్తు మురుగు కాల్వలో పడ్డాడు. గురువారం తెల్లవారు జామున డ్రైయినేజీలో విగతజీవిగా పడి ఉన్నాడు. చీకట్లో వర్షం కారణంగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గమనించకపోవటంతో డ్రైయినేజీలో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## బిల్లుపాడు వాగుకు ఉధృతంగా వరదనీరు
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కోరిన తహసిల్దార్



**తల్లాడ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**

బుధవారం నుండి కురుస్తున్న భారీ వర్షానికి బిల్లుపాడు వాగుకు నీరు ఉధృతంగా రావడంతో నాలుగు గ్రామాలు ప్రజలకు రాకపోకలకు అంతరాయం కలిగింది బిల్లుపాడు వాగు వద్ద కొత్త వెంకటగిరి రామచంద్రపురం వెంగన్నపేట వెళ్లే రహదారుల రాకపోకలకు అంతరాయం కలిగింది దీంతో తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి వాస్ని అహ్మద్ఎంపీ ఓ ఆర్ శ్రీహరికృష్ణ సర్పంచులు దీవె లా వెంకటేశ్వరరావు ఎన్ కృష్ణవేణి పంచాయతీ కార్యదర్శి జి పి ఓ వాగు వద్దకు వెళ్లి పర్యవేక్షించారు ఈ సందర్భంగా తాసిల్దార్ ట్రాక్టర్ల వద్ద ఒకరిద్దరిని కాపుల ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని కోరారు

## విద్యుత్ షాక్కి గుర్రై బాలుడు మృతి..

**. కొణిజర్ల సెప్టెంబర్ 24 ప్రభాత వార్త:**

ఎర్త్ వైర్ కి కరెంటు సరఫరా అయ్యి అభం శుభం తెలియని ఓ పసిబిడ్డ ప్రాణం కోల్పోయిన విషాద ఘటన చిన్నమునగాల గ్రామంలో గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఇల్లెందుల రమేష్ భార్య మమత దంపతుల కుమారుడు అవేద్ (వయసు 9నెలలు) ఇంట్లోనే ఆడుకుంటూ.. వెళ్ళి ఇంటి ఆవరణలో వేసిన ఎర్త్ వైర్ పైప్కి పైన వాటర్ పోయడం కోసం అమర్చిన స్టీల్ జాలీ మూతను పట్టుకోగా.. ఒక్కసారిగా విద్యుత్ షాక్కి గురవడంతో గమనించిన తల్లిదండ్రులు విద్యుత్ సరఫరాను ఆపేసి.. అపస్మారక స్థితిలో పడియున్న బాలుణ్ణి చూసి లబోదిబోమంటూ హుటాహుటిన వైద్య చికిత్స కోసం ఖమ్మం ఓ ప్రవైట్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్లగా.. బాలుణ్ణి పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయాడని తెలప డంతో.. తిరిగి స్వగృహానికి తీసుకొని వచ్చారు. ఇంట్లో అల్లారుముద్దుగా ఆడుతూ పాడుతూ తిరుగుతున్న తమ కొడుకు విద్యుత్ షాక్కు గుర్రై తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

## నేరాలు-దారుణాలు

## వినాయక విగ్రహ వద్ద పూజలు పాల్గొన్న ఎస్సై



**వైరా సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డు నందు శ్రీ శక్తి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రావు, వైరా ఎస్సై పుష్పాల రామారావు, హాయ్ రా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ లు ప్రారంభించారు. అంతకుముందు గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం వైరా ఎస్సై పుష్పాల రామారావును, కమిషనర్ రామచంద్రావును కమిటీ సభ్యులు ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కట్ల నాగరాజు, కాంపౌండ్ శేషగిరి, రేచర్ల నాగేశ్వరరావు, రేచర్ల రామారావు, రేచర్ల సైదులు, చెరుకూరి కిరణ్, పోలూరి సైదులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమాలు



**కారేపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**

సింగరేణి మండలంలో అనేక గ్రామాల్లో గురువారం వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ముగింపు సందర్భంగా నిమజ్జనా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని భాగ్యనగర్ తండా పంచాయితీ సామ్య తండా నందు గ్రామ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నిమజ్జన ఊరేగింపులో మహిళలచే ఏర్పాటుచేసిన కోలాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువకులు గ్రామస్తులు కేరింతలు కొడుతూ గణపతి పప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు. అదేవిధంగా గాదెపాడు కారేపల్లి కారేపల్లి క్రాస్ రోడ్ గాంధీనగరం ఉసిరి కాయలపల్లి పోలంపల్లి పేరుపల్లి మాదారం కొత్త తండా గ్రామాల్లో సర్పంచుల పర్యవేక్షణలో జరిగాయి. గణేష్ విగ్రహాలనునిమజ్జనం చేసే ప్రాంతాల్లో ఆయా పంచాయతీలలో మండల అధికారుల పర్యవేక్షణలో నిర్వహించారుఈ కార్యక్రమంలో భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ బానోతు హీరా లాల్ ధారావత్ కళ్యాణ్ గాదపాడు గ్రామ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి చేపల వ్యాధులపై సదస్సు

**వైరా సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త),**



జాతీయ జలచర జంతు వ్యాధుల పర్యవేక్షణ కార్యక్రమం లో భాగంగా మంచినీటి చేపల వ్యాధులపై అవగాహన కల్పించేందుకు కృషి విజ్ఞాన్ కేంద్రం వైరా, ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి, డా. పావని, సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి, ( షిగా నాగరాజు, కుమారి బనోతా దివ్య మరియు చల్లా నరసింహలు చేపల రైతులకు మంచినీటి చేపల వ్యాధులు, నీటి నాణ్యత నిర్వహణ, బయోసెక్యూరిటీ చర్యలు, వ్యాధుల నివారణ మరియు నియంత్రణ, వ్యాధి లక్షణాలను ప్రారంభ దశలో గుర్తించడం మరియు చేపల ఆరోగ్య నిర్వహణ వంటి ముఖ్యమైన అంశాలపై సాంకేతిక అవగాహన కల్పించారు. చేపల పెంపకంలో సరైన నీటి నాణ్యతను నిర్వహించడం, బయోసెక్యూరిటీ చర్యలను పాటించడం మరియు వ్యాధుల ప్రారంభ లక్షణాలను గుర్తించి తక్షణమే తగిన చర్యలు తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం వ్యాధుల నివారణ నియంత్రణకు శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించడం, చేపల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ఆక్వాకల్చర్ ఉత్పాదకతను పెంచేందుకు అవసరమైన ప్రాయోగిక మార్గదర్శకాలు అందించబడ్డాయి.




# తుఫాను బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

**నష్టాన్ని అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలంలోని మోరంపల్లి బంజర, వేపలగడ్డ గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలులతో సంభవించిన నష్టాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దెబ్బతిన్న ఇళ్లు, ఇతర ప్రాంతాలను పరిశీలించి బాధిత కుటుంబాలతో మాట్లాడి నష్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు. తుఫాను ప్రభావంతో స్వల్పంగా గాయపడిన వారిని ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వారికి



అవసరమైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లు పూర్తిగా లేదా పాక్షి కంగా దెబ్బతిన్న కుటుంబాలకు నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే తుఫాను కారణంగా ఏర్పడిన విద్యుత్ అంతరాయాలను వెంటనే తొలగించి సరఫరాను పునరుద్ధరించాలని, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి బాధిత కుటుంబానికి జరిగిన నష్టాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తిగా నమోదు చేసి, అవసరమైన సహాయాన్ని త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రకృతి వైపరీత్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షి ంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయానికి రూ.3.5 లక్షల రథం

**తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహూకరణ**

సారపాక, ప్రభాతవార్త:



భక్తి, సేవా భావంతో సారపాకలోని షిరిడి పుష్కర సాయిబాబా ఆలయానికి రూ.3.5 లక్షల విలువైన రథాన్ని తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ బహూకరించింది. గురువారం ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య, డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ-విజయరేణుక దంపతులు ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథాన్ని ఆలయ కమిటీ బాధ్యులకు అందజేశారు. తమ కుమారుడు, తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్-నీలిమ దంపతుల సౌజన్యంతో స్వామివారికి రథాన్ని సమర్పించినట్లు ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య తెలిపారు. ఆలయానికి రథాన్ని సమకూర్చడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. సింగమనేని భాస్కర్రావు, తీగల జీవన్‌రెడ్డి, ఊటుకూరి రమణమూర్తి, అక్కెర భాస్కరాచారి, కొత్తపల్లి సత్యనారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమ పూజ

సారపాక, ప్రభాతవార్త:



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తాళ్లగొమ్మూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మహాలక్ష్మమ్మ కాలనీలో టీమ్ త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం మహిళా భక్తులతో కుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారికి కుంకుమార్చనలు సమర్పించారు. భక్తిశ్రద్ధలతో సాగిన పూజా కార్యక్రమంతో మండపం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. గణేశుని కృపతో ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, ఐశ్వర్యం సమృద్ధిగా ఉండాలని భక్తులు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గౌతమీపురంలో రికార్డు ధర పలికిన గణనాథుడి లడ్డూ

**రూ.40,116కు కైవసం చేసుకున్న వరక సత్యనారాయణ**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని గౌతమీపురం కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీ గణనాథుడి మండపం వద్ద లడ్డూ వేలం పాట భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. గణనాథుడి చేతిలో అలంకరించిన 15 కిలోల లడ్డూ రూ.40,116 రికార్డు ధర పలికింది. గౌతమీపురం గ్రామానికి చెందిన వరక సత్యనారాయణ వేలం పాటలో రూ.40,116కు లడ్డూను కైవసం చేసుకున్నారు. గణనాథుడి ప్రసాదాన్ని స్వామివారి ఆశీస్సులుగా భావించిన భక్తులు ఉత్సాహంగా వేలం పాటలో పాల్గొన్నారు. బూర్గంపాడు మండలంలో ఈ ఏడాది అత్యధిక ధర పలికిన గణనాథుడి లడ్డూ వేలంగా ఇది నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. లడ్డూ వేలం అనంతరం భక్తులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పాస్టర్స్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 24)

దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం గ్రామంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాస్టర్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యుడు డా. తెల్లం వెంకట్రావు గురువారం పాల్గొన్నారు ఈ సందర్భంగా పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావును సాదరంగా ఆహ్వానించారుఈ సందర్భంగా క్రైస్తవ సమాజానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై పాస్టర్లతో ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు చర్చించారు ప్రార్థనా మందిరాలకు సంబంధించిన సమస్యలు క్రైస్తవ సమాజ సంక్షేమం పాస్టర్ల సమస్యలు విద్యా వైద్య సదుపాయాలు మౌలిక వసతులు పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలు వంటి అంశాలపై వారితో చర్చించారు ప్రజలందరికీ సమానంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకులు ముర్రం వీరభద్రం అపక శ్రీను ఉబ్బవేణు సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు సోడి విన్సెంట్ దానియేలు గంగరాజు పాస్టర్లు పాల్గొన్నారు



## తుఫాన్ దాటికి అతలాకుతలమైన వేపలగడ్డ పంచాయతీ

బూర్గంపహాడ్, ప్రభాత వార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని వేపలగడ్డ పంచాయతీతో పాటు పోలవరం, పరిసర ప్రాంతాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వీచిన బలమైన ఈదురుగాలులు, తుఫాన్ ప్రభావంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. ప్రకృతి బీభత్సంతో పలు ప్రాంతాల్లో భారీ చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు దెబ్బతినడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కొన్ని ఇళ్లు కూడా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆస్తి నష్టం కూడా జరిగినట్లు స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు భారీ వర్షాలకు పంట పొలాలు నీటమునగడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికందే దశలో ఉన్న పంటలకు నష్టం వాటిల్లడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. పలు ప్రాంతాల్లో పొలాల్లోకి నీరు చేరడంతో వ్యవసాయ పనులు స్తంభించిపోయాయి. వర్షాలు, గాలుల కారణంగా జరిగిన ఆస్తి, పంట నష్టంపై అధికారులు సమగ్రంగా పరిశీలించి అంచనా వేయాలని స్థానికులు కోరుతున్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక సర్పంచ్ బొల్లి నిరోష ఎంపీడీవో జమలరెడ్డి, ఎంపీ ఓ రామకృష్ణ , విద్యుత్ శాఖ, సంబంధిత మండల అధికారులు, మాజీ జెడ్పీటిసి బట్ట విజయ్ గాంధీ తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మండల మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీ మాట్లాడుతూ వేపలగడ్డ, పోలవరం తదితర ప్రాంతాల్లో తుఫాన్ కారణంగా ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చరవాణి ద్వారా జరిగిన ఆస్తి నష్టం పంట నష్టం వివరాలను స్థానిక ఎమ్మెల్యే, ఉమ్మడి జిల్లా మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నష్టపోయిన పంటలను అధికారులు వెంటనే పరిశీలించి సమగ్ర నష్టాన్ని నమోదు చేసి రైతులకు ప్రభుత్వ పరంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు.

# దుమ్ముగూడెంలో భారీ వర్షం

**భారీ వర్షాలకు గుబ్బలమంగి ప్రాజెక్టుకు అలుగు**

**దుమ్ముగూడెం మండలంలో అనేక చెరువులకు చేరిన వరద నీరు**

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 24)



బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం ప్రభావంతో దుమ్ముగూడెం మండలంలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు పడుతున్నాయి భారీ వర్షాలకు మండలంలో అనేక చెరువుల్లో వరద నీరు చేరింది మండల పరిధిలోని తాటివారిగూడెం గ్రామ సమీపంలో ఉన్న చిన్న గుబ్బలమంగి ప్రాజెక్టుకు భారీ స్థాయిలో వరద నీరు చేరడంతో ప్రాజెక్టు అలుగు పోసుకుంది అలాగే మండలంలోని గంగోలు కొంగవాగు నల్లబెల్లి గ్రామాల వద్ద ఉన్న చెరువుల్లో భారీ స్థాయిలో నీరు చేరింది వర్షాకాలం ప్రారంభమైన దగ్గర నుండి వర్షాలు లేక రైతన్నలు వర్షం కోసం ఎదురుచూపులు చూడ సాగారు గత రెండు రోజులుగా కురిసిన వర్షాలే వర్షాకాలంలోని కురిసిన భారీ వర్షాలుగా నమోదయ్యాయి గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అనేక చెరువులు నిండాయి వాగులు వంకలు వరదనీరుతో పరవళ్ళు తొక్కుతున్నాయి

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తహసిల్దార్**

బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం కారణంగా దుమ్ముగూడెం మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుమ్ముగూడెం తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు అత్యవసర పనులకు తప్ప బయటకి వెళ్ళవద్దని వాగులు వంకలు దాటవద్దని జాలర్లు చేపల వేటకు వెళ్ళవద్దని ఆయన తెలిపారు భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తినా తాసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు

# కార్పెంటర్స్ కు ఉజ్వల భవిష్యత్తు

**అట్టహాసంగా జాతీయ**

**కార్పెంటర్స్ దినోత్సవ వేడుకలు**

ఖమ్మం సెప్టెంబర్ 24 ప్రభాత వార్త:

కార్పెంటర్స్ కు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, యాక్షన్ టెస్సా వైస్ ప్రెసిడెంట్ అజయ్ కుమార్ పాండే ,జనరల్ మేనేజర్ డాక్టర్ వై.జనార్దన్ రెడ్డి ,బ్రాంచ్ మేనేజర్ బి. ఆర్.వి.మూలా రెడ్డి ,సీనియర్ ఏరియా సేల్స్ మేనేజర్ డి.నాగార్జున రెడ్డి ,స్థానిక మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎ.కరుణాకర్ అన్నారు . ఖమ్మం బైపాస్ రోడ్ లోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..యాక్షన్ టెస్సా ఉత్పత్తుల అథరైజ్డ్ భవిష్యత్తుకు ఆర్థిక వృద్ధిని చూపిస్తాయని, భారతదేశం లోనేప్రదమ



ప్యానెల్ పరిశ్రమ సంస్థ గా ఉందన్నారు. జాతీయ కార్పెంటర్స్ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరగాయన్నారు. 600 ల మంది కార్పెంటర్లకు ఈ సందర్భంగా ఘనంగా సన్మానం చేశామని తెలిపారు.కార్పెంటర్స్ దే సందర్భంగా కంపెనీ టెస్సా ఉత్పత్తులు ఉపయోగించే కార్పెంటర్స్ కోసం 4 పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు.మీ భద్రత కోసంరూ.2 లక్షల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్. కుమార్తె వివాహానికి బోర్డుతో తయారు చేసిన ఫర్నిచర్ పై రూ.50,000 వరకు సహాయం. పిల్లల ఉన్నత విద్య కోసం రూ.11,000 స్కాలర్‌షిప్ సహాయం. కుటుంబ సభ్యుల కోసం 3 నెలల కోర్సు, విలువ రూ.50,000.ఈ కోర్సులో వసతి సౌకర్యంతో పాటు, కోర్సు పూర్తయ్యాక ఉద్యోగ అవకాశం కూడా ఉంటుందని వెల్లడించారు. విశాఖపట్నం అనకాపల్లి దగ్గర రాంబిల్లిలో మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ని 126 ఎకరాల్లో ప్రారంభిస్తున్నామని తెలిపారు. అనంతరం ఉత్సాహంగా సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్,శ్రీ శ్రీనివాస ప్లైవుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తల్లపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కార్పెంటర్లు ఉత్సాహంగా అధికసంఖ్యలో పాల్గొన్నారు.




## ఖమ్మం జిల్లాలో 11 ఆహార భద్రతా కేసుల పరిష్కారం

**2. 90 లక్షల జరిమానా**

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 24: (ప్రభాతవార్త)

ఖమ్మం జిల్లాలో ఆహార భద్రతా ప్రమాణాల అమలులో భాగంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సమక్షంలో, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్. లోకేష్ ఆధ్వర్యంలో నమోదైన 11 కేసులను పరిష్కరించి, సంబంధిత ఆహార వ్యాపార సంస్థలపై మొత్తం ..2,90,000/ జరిమానా విధించారు.జరిమానా విధించిన ముఖ్యమైన సంస్థలు:రమేష్ ధాబా – లక్ష రూపాయలు. హవేలీ – .. 75 వేల రూపాయలు. రిలయన్స్ రిటైల్ – 50వేల రూపాయలు.డిలైట్ మండీ – .. 20వేల రూపాయలు.జాజు (జాజు) –20వేల రూపాయలు.ఇతర కేసులు – మిగిలిన జరిమానాఆహార వ్యాపార సంస్థలు పరిశుభ్రత, నాణ్యత మరియు ఆహార భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలకు సురక్షి తమైన, నాణ్యమైన ఆహారం అందేలా ఖమ్మం జిల్లా ఆహార భద్రతా శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు, నమూనాల సేకరణ మరియు అమలు చర్యలు నిరంతరం కొనసాగుతాయని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్. లోకేష్ తెలిపారు.

## ఫిరాయింపు రాజకీయాలకు చెంపపెట్టు

**సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తపరిచిన**

**డాక్టర్ వాసిరెడ్డి రామనాథం**

ఖమ్మం అర్బన్ సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త )



ఫిరాయింపు రాజకీయాలకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఇతర రాజకీయ పార్టీలకు చెంపపెట్టు అని జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథన్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ లోనికి ఫిరాయించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ శాసన సభ్యత్వం పై అనర్హత వే టు వేసిన హైకోర్టు తీర్పును సమర్థిస్తూ ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తపరిచారు.ప్రజాప్రాతినిధ్య చట్టం ద్వారా ఎన్నికయి ప్రజాప్రతినిధిగా గెలిపించిన ఓటర మహాశయుల తీర్పుకు వ్యతిరేకంగాను, బి ఫారం ఇచ్చిన బి ఆర్ఎస్ పార్టీ, ఆపార్టీ ద్వారా లభించిన శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేయకుండా కాంగ్రెస్ పార్టీలోనికి ఫిరాయించటం ఆ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బి ఫామ్ పై లోకసభ స్థానానికి పోటీ చేయటం చట్ట విరుద్ధం అప్రజాస్వామికం ఇట్టి ఫిరాయింపు శాసనసభ పరిధిలో జరిగినా శాసనసభ ఆవల జరిగినా చట్ట విరుద్ధమే నని పార్టీ ఫిరాయించి శాసన సభ్యులుగా ఇంకా కొనసాగుచున్న మిగతా వారిపై కూడా అనర్హత వేటు వేయాలని చట్టాలు చేసేవారు చట్టాలను కాపాడవలసినవారు ఈ పిరాయింపుల అంటు రోగాన్ని అరికట్టటానికి టీకా తయారు చేయించాలని అని రామనాథం అన్నారు

## గిరిజన సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో స్పాట్ అడ్మిషన్లు

**టిజిటిడబ్ల్యూయుఆర్జెసి ప్రిన్సిపాల్ చైతన్య**

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 24,(ప్రభాతవార్త:



అన్నపురెడ్డిపల్లి మండలంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో తక్షణ ప్రవేశాలు(స్పాట్ అడ్మిషన్లు) శనివారం జరుగుతాయని. టిజిటిడబ్ల్యూయుఆర్జెసి (గర్ల్స్) కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ చైతన్య తెలిపారు. గిరిజన సంక్షేమ బాలికల గురుకులంలో 2026 27 విద్యా సంవత్సరంలో 5 వ తరగతి నుండి 8 వ తరగతి. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో విద్యాభ్యాసంకు ఖాళీలు ఉన్నాయని. ప్రిన్సిపల్ చైతన్య పేర్కొన్నారు. ఐదవ తరగతిలో నాలుగు సీట్లు. ఆరు,ఏడు,ఎనిమిది తరగతుల్లో మూడు సీట్లు చొప్పున ఖాళీలున్నాయని. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో సీఈసీ గ్రూప్లో 15, హెచ్ఈసి గ్రూపులో 16 సీట్లు ఉన్నాయని. ప్రవేశ పరీక్ష రాసిన వారికి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ఇంటర్మీడియట్లో ప్రవేశానికి 2024 25 విద్య సంవత్సరంలో పదో తరగతి పాసైన విద్యార్థినిలైఉండాలన్నారు. గురుకుల కళాశాలలో విద్యాభ్యాసంకు ఆసక్తిగల గిరిజన విద్యార్థినిలు. విద్యార్హత ధ్రువపత్రాలతో కళాశాలలో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు జరిగే తక్షణ ప్రవేశాలకు హాజరు కావాలని కోరారు.

## ఈసీ బీజేపీకి తొత్తుగా మారింది

**సర్ పేరుతో ఓట్ల తొలగింపు**

**సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి**

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఫైర్**

ఖమ్మం సెప్టెంబర్ 24, ప్రభాత వార్త:



కేంద్ర ఎన్నికల సంఘం సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తోందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఘాటుగా విమర్శించారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ... ఈసీ తాజాగా సుప్రీంకోర్టులో వేసిన అఫిడవిట్ పూర్తిగా అసమంజసంగా ఉందన్నారు. “అనుమానాలను స్వీకరించం, ఆ అంశాన్ని కమిషన్ పరిశీలిస్తుంది అని క్యాబినెట్ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లామని సమాధానం చెప్పడం సిగ్గుచేటు. 10 ఏళ్లలో 14 సార్లు ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ఇలా చట్టవిరుద్ధంగా చర్యలు చేపట్టారని ఆరోపించారు. 2025 జూన్ నుండి ఇప్పటిదాకా సర్ లో భాగంగా 30 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 13 కోట్లకు పైగా ఓట్లను తొలగించారని, ఇది ఓట్ల తొలగింపు కాదు, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే“ అని ఆయన మండిపడ్డారు. ఈసీ తీరుపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోందని, అందుకే ఢిల్లీలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సీఈసీ జ్ఞానేష్ కుమార్ కు వ్యతిరేకంగా నిరసన తెలిపారని గుర్తుచేశారు.“బీజేపీ, ఆరెస్సెస్, ఈసీలు కలిసి ఓట్ల చోరీ ద్వారా దేశద్రోహ చర్యకు పాల్పడుతున్నాయని, బీహార్, మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ లో నిరసనలు చిన ఆసాంతం ఎన్నికలను రద్దు చేసి మళ్ళీ బ్యాలెట్ పేపర్ తో ఎన్నికలు నిర్వహించాలని,,సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతేడాది కాలంలో ఈ నిర్ణయాలను పూర్తి కమిషన్ ఏకగ్రీవంగా తీసుకోలేదు, కేవలం కొందరు అధికారుల ఇష్టానుసారంగా జరుగుతోంది“ అని ఆయన ఆరోపించారు.కొత్త ఓటరు అంటే ఎవరో తెలియదని, తల్లిదండ్రులు, తాతల పేర్లను నింపడానికి తీసుకొచ్చిన పారంఫారం మార్పులు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, చట్టాల్లో మార్పులు చేయకుండా ఫారం 6 ను మార్చలేరని అన్నారు. ఈసీ తీరు బ్రిటిష్ పాలనను తలపిస్తోందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ వీధి పోరాటం చేస్తుందని, దేశ ప్రజలు ఎప్పుడో బీ జె పి పార్టీని అభిశంసించారని, ఈ పోరాటం ఆగదని జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ స్పష్టం చేశారు.

# భద్రాద్రి నుంచి తిరుమల కు మహాపాదయాత్ర

ఖమ్మం సెప్టెంబర్ 24 ప్రభాత వార్త:

భక్తి, ఆధ్యాత్మికత, సేవా భావాలను మేళవిస్తూ భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సన్నిధి నుండి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధి వరకు త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్లు నిర్వహిస్తున్న 8వ మహా పాదయాత్ర అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభం అయ్యింది .ప్రతి నాలుగు సంవత్సరాలకి ఒకసారి ఎంతో భక్తి భావంతో చేపడుతున్న ఈ మహా పాదయాత్రకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. సర్వ మానవ హితం, సమాజ శ్రేయస్సు, ప్రజల సుఖసంతోషాలు, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, దేశ, రాష్ట్ర, అభ్యున్నతి కోసం స్వామివార్ల ఆశీస్సులు కోరుతూ ఈ పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వర రావు తెలిపారు. భద్రాద్రి రామన్న సన్నిధి నుంచి ప్రారంభమై, పాల్వంచ, కాకర్ల, మైలవరం, ఇబ్రహీంపట్నం, విజయవాడ, గుంటూరు ల



మీదుగా కొనసాగనున్న ఈ ఆధ్యాత్మిక పాదయాత్ర గురువారం చిలకలూరిపేట కి చేరుకుని ,23 రోజుల తరువాత తిరుమల శ్రీవారి సన్నిధికి చేరుకోనుంది. వీరికి సంఘీభావంగా త్రివేణి విద్యాసంస్థలనుండి రోజుకి ఒకరు చొప్పున పాదయాత్రలో పాల్గొంటున్నారు, అదేవిధంగా పాఠశాలల ఐబిటీ సమన్వయకర్త ,ఖమ్మం బ్రాంచ్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, సి ఏ సి నటరాజ్ లు గుంటూరులో పాదయాత్ర బృందాన్ని కలుసుకుని వారితో పాదం కదుపుతూ ముందుకు సాగారు.మార్గమధ్యంలో భక్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు పాదయాత్రికులకు తమ సహకారం, స్వాగతం అందిస్తూ ప్రతి పట్టణంలో ఒక్కొక్క మొక్కని నాటుతూ ముందుకు సాగుతోంది ఈ ఆధ్యాత్మిక యాత్ర.భక్తితో అడుగు.. సేవతో నడుగు.. సర్వ మానవ హితం కోసం సాగు” అనే సందేశంతో ఈ మహా పాదయాత్ర కొనసాగనుంది.త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్లు మాట్లాడుతూ, భగవంతుని అనుగ్రహంతో ప్రతి నాలుగు సంవత్సరాలకి ఒకసారి చేపడుతున్న ఈ పాదయాత్ర ద్వారా ఆధ్యాత్మిక చైతన్యంతో పాటు మానవతా విలువలు, సేవా భావం, ఐక్యత, సమాజ శ్రేయస్సు వంటి సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం తమ ప్రధాన ఉద్దేశమని డైరెక్టర్లు తెలిపారు. ఈ మహాపాదయాత్ర లో డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వర రావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీ కృష్ణ,సనత్ పాల్గొంటున్నారు.




# గ్రామాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు రచించాలి

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

గ్రామాల సమగ్ర అభివృద్ధికి క్షేత్రస్థాయి అవసరాలకు అనుగుణంగా పక్కా ప్రణాళికలు రూపొందించుకోవాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని ఎన్కే నగర్ కమ్మ సత్రంలో చుంచుపల్లి, లక్ష్మీ మ్దేవిపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు మండలాల పంచాయతీ సర్పంచులు, సెక్రటరీలు, సిబ్బందికి ఖివిబిజి రామ్‌జిఖి పథకంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు మెరుగుపడే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి కార్యాచరణ చేపట్టాలని సూచించారు. శ్రమతో కూడిన పనులు చేసే కుటుంబాలకు 125 రోజుల పనిదినాలు కల్పించేలా, 375 రకాల అభివృద్ధి పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానంగా గ్రామాల్లో నీటి భద్రత, మౌలిక వసతులు, స్థిరమైన జీవనోపాధి కల్పన అనే మూడు అంశాలపై ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా అమలు చేసే ప్రతి కార్యక్రమం అర్హులకు చేరేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో విద్యాచందన, వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, వివిధ గ్రామాల సర్పంచులు, టెక్నికల్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ మృతి అత్యంత విచారకరం

**బాధితుడి కుటుంబానికి అండగా నిలవాలి**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:



విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదానికి గురై రామవరం (కొత్తగూడెం టూటౌన్) ఎస్ఐ కునుసోతు వెంకన్న మృతి చెందడం అత్యంత విచారకరమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గణేష్ నిమజ్జన బందోబస్తు విధుల కోసం హైదరాబాద్ వెళ్లిన ఆయన అక్కడ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. కర్తవ్య నిర్వహణలో అంకితభావంతో పనిచేసే నిబద్ధత కలిగిన అధికారిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ, శోకతప్త కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విధి నిర్వహణలో అమరుడైన ఎస్ఐ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఆర్థిక సాయంతో పాటు ఆ కుటుంబానికి కొండంత అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

## శ్రీ లక్ష్మి గణపతికి ప్రత్యేక పూజలు

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:



శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని 5వ వీధిలో ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ ్మ గణపతి మండపంలో ప్రముఖ పుణ్యక్షేత్రం నీలాద్రి ఆలయ చైర్మన్ చీకటి నరసింహారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు నరసింహారావును శాలువాతో సత్కరించి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు లగడపాటి రమేష్ చంద్, వట్టికొండ సాంబశివరావు, పాపారావు, మురళి, కోదూరి రమేష్, జగన్‌మోహన్ బండారి, వీరాచారి, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లలో దివ్యాంగులకు ప్రాధాన్యత

**కాంగ్రెస్ ప్రభుత్వానికి కొత్వాల శ్రీనివాసరావు కృతజ్ఞతలు**

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇళ్ల (2బీహెచ్‌కే) లబ్ధిదారుల ఎంపికలో దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచలోని 27 డివిజన్ల పరిధిలో 1,254 మంది అర్హులుండగా లాటరీ ద్వారా 360 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. జగన్నాథపురంలోని ఫంక్షన్‌హాల్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. 360 మంది లబ్ధిదారుల్లో 18 మంది దివ్యాంగులను ఎంపిక చేయడం అభినందనీయమని కొత్వాల పేర్కొన్నారు. దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కూనంనేనికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, డిప్యూటీ మేయర్ లలితకుమారి, కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, వికలాంగుల సంఘం అధ్యక్షుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## మండల వ్యాప్తంగా ఘనంగా గణేష్ నిమజ్జన యాత్రలు

చంద్రుగొండ ప్రభాతవార్త



చంద్రుగొండ మండల వ్యాప్తంగా గురువారం గణేష్ నిమజ్జన వేడుకలు అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, వినాయక విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై ఎక్కించి గణపతి బప్పా మోరియా అనే జయజయధ్వనాల మధ్య శోభయాత్ర నిర్వహించి స్థానిక చెరువులు, జలాశయాలలో నిమజ్జనం చేశారు. శోభాయాత్ర లో భక్తులు డప్పు చప్పుళ్లు, తీన్మార్ నృత్యాలు, రంగుల కేరింతల మధ్య మండలం లోని అన్ని వీధుల గుండా వినాయక ఊరేగింపులు ఉత్సాహంగా సాగాయి. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన యాత్రలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల నడుమ మహిళలు కోలాటం ఆడుతూ శోభయాత్ర ఘనంగా నిర్వహించారు.



ఇలా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వినాయక నిమజ్జన యాత్ర ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుంటా ప్రశాంతంగా ముగిసాయి. వినాయక నిమజ్జన యాత్రలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## సింగరేణి రీజినల్ బాడీ బిల్డింగ్, వెయిట్-పవర్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

రుద్రంపూర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

సింగరేణి డబ్ల్యూపీఎస్ జీఏ ఆధ్వర్యంలో కొత్తగూడెం-సత్తుపల్లి ఏరియాల సంయుక్త బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ రీజినల్ స్థాయి పోటీలు గురువారం కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో ప్రారంభమయ్యాయి. పోటీలను కొత్తగూడెం ఏరియా పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, డీవైపీఎం జి. హరీష్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పాస్నెట్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ కే. రాములు, సత్తుపల్లి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, ఐఎన్‌టీయూసీ ప్రతినిధి సకినాల సమ్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్. తిరుపతి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షి ంచారు. రీజినల్ పోటీల్లో సత్తా చాటి కంపెనీ స్థాయి, కోల్‌ఇండియా పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సందేబోయిన శ్రీనివాస్, జనరల్ కెప్టెన్ రాజశేఖర్, క్రీడాకారులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.




# రాజుపేట వంతెన కూలింది.. కొత్త వంతెనకు కసరత్తు!

**మంత్రి తుమ్మల ఆదేశాలతో**

**ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటు**

ములకలపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం రాజుపేట శివారులో పాములేరు వాగుపై ఉన్న వంతెన కూలిపోవడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించారు. గురువారం దమ్మపేట మాజీ జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, దమ్మపేట మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, సీపీఐ జిల్లా నాయకులు నరాటి ప్రసాద్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. వంతెన కూలిన పరిస్థితిని పైడి వెంకటేశ్వరరావు అక్కడి నుంచే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



నాగేశ్వరరావుకు ఫోన్ ద్వారా వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల ఆర్అండ్‌బీ ఉన్నతాధికారులతో మాట్లాడారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని, శాశ్వత నూతన వంతెన నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు త్వరగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వంతెన కూలిపోవడంతో పాల్వంచ-దమ్మపేట మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీ వాహనాలను సత్తుపల్లి మీదుగా, చిన్న వాహనాలను మాదారం- అన్నపురెడ్డిపల్లి-బుగ్గపాడు మీదుగా మళ్లించినట్లు అధికారులు తెలిపారు. కూలిన వంతెన స్థానంలో శాశ్వత నూతన వంతెన నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. పరిశీలనలో ఆర్అండ్‌బీ అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారీ వర్షం కారణంగా ఆళ్లపాడు గ్రామంలోని ఇళ్లలోకి వర్షాపు నీరు

**బోనకల్, ప్రభాతవార్త:**

భారీ వర్షాల కారణంగా మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో ఇళ్లలోకి వచ్చిన వర్షపు నీరు సందర్భంగా మండల తహసిల్దార్ చల్లూరి సుధాకర్. ఆర్ ఐ స్వామినేని నరసింహారావు. గురువారం మధ్యాహ్నం గ్రామాన్ని సందర్శించారు ఈ సందర్భంగా





బాధితులు గ్రామస్తులు ఇళ్లలోకి నీరు వచ్చిన పరిస్థితిని తాసిల్దారుకు వివరించారు వెంటనే స్పందించిన తహసిల్దార్ ఆర్ అండ్ బి అధికారులకు ఫోన్ చేసి వరద నీరు ఇళ్లలోకి వెళ్లకుండా రోడ్డుకు పైపులు వేయాలని ఆదేశించారు ఈ సందర్భంగా ప్రస్తుత తుఫాను ప్రభావంతో ఇంకా ఏమైనా గ్రామానికి ఇబ్బంది ఉందా అని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పారా వెంకట మోహన్ రావు గ్రామ సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు లను అడిగి తెలుసుకున్నారు ప్రస్తుతం గ్రామస్తులు వరద నీరు తో ప్రమాదం జరగకుండా రోడ్డుకు గాడి కొట్టారు దీంతో కొంత ప్రమాదం తప్పింది ఆర్ అండ్ బి



అధికారులు శుక్రవారం వచ్చి పైపులు వేస్తామని హామీ ఇచ్చినట్లు తాసిల్దార్ గ్రామస్తులకు తెలిపారు

# ఈ వంతెనల నిర్మాణాలు అధికారులకు పట్టవా.

**భట్టి గారు మా మొర ఆలకించండి.:సర్పంచ్ జానకి**

**ఎర్రుపాలెం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

మండల పరిధిలో ఆంధ్ర తెలంగాణ సరిహద్దు లో ఉన్న కొత్తపాలెం గ్రామం వద్ద ఎన్ ఎస్ పి కాలువలపై వంతెనలను నిర్మిం చాలని గ్రామ సర్పంచ్ జానకి సాంబశివరావు కోరారు. నాగార్జునసాగర్ కాలువపై ఉన్న వంతెన




కూలిపోయి 2 సంవత్సరాలు దాటుతున్నప్పటికి పట్టించుకునే అధికార యంత్రాంగం లేకుండా పోయిందన్నారు..ఇది ఎర్రుపాలెం నుండి విజయవాడ వెళ్లే రాహదారి, జమలాపురం నుండి విజయవాడ వెళ్లే రహదారి కొత్తపాలెం ఆంజనేయ స్వామి గుడి వద్ద వంతెన పనులు మొదలుపెట్టి రెండు సంవత్సరాలు అవుతోందని




ఈ కాలువలు గ్రామ సరిహద్దులో ఉండడంతో వీటి నిర్మాణం బాధ్యత తెలంగాణ రాష్ట్రం వాళ్లది అని ఆంధ్ర ప్రదేశ్ అధికారులు, ఆంధ్రప్రదేశ రాష్ట్రం వాళ్లది అని తెలంగాణ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రేమిడిచర్ల చెరువు దగ్గర, కొత్తపాలెం ఆంజనేయ గుడి దగ్గర, ఈ రెండు వంతెనలకు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని అయినా కూడా సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంతో నిర్మాణాలు పూర్తి కాలేదని అన్నారు ఈ కాలువలు నిర్మాణం చేపట్టకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. కాంట్రాక్టర్లు, అధికారులు ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కొత్తపాలెం ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి గ్రామ పెద్దలు 5 జిల్లాలు తిరిగి నగదు పోగు చేసి గుడి కట్టినా ఈ వంతెన వల్లా గుడి లోకి వెళ్ళడానికి కుదరడం లేదన్నారు. ఈ గుడికి వెళ్ళడానికి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆర్ అండ్ బి, ఎన్ఎస్పి అధికారులు 2 సంవత్స రాల నుంచి పట్టించుకోవట్లేదు. మా గ్రామం రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉన్నదని మేము ప్రయాణం చేయాలంటే పలు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. గురువారం మధ్యాహ్నం జమాలపురం విజయవాడ వెళ్లే ఆర్టీసీ బస్సు వాగులోకి



జారిపోయింది. పెద్ద ప్రమాదం తప్పి ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారని దీని మీద మీరు స్పందించి, త్వరగ రెండు వంతెనలు పూర్తి చేయించాలని కోరారు. లేని ఎడల ఎర్రుపాలెం తాసిల్దార్ కార్యాలయం ఎదుట మా గ్రామ ప్రజలతో కలసి ధర్నా చేస్తాం అని తెలిపారు.

# గంగమ్మ ఒడిలోకి గణనాథుడు



**బోనకల్, ప్రభాతవార్త :**

బోనకల్ గ్రామంలోని జగ్గయ్యపేట రోడ్డులో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు గణనాథునికి ప్రత్యేక పూజలు, అలంకరణలు, నైవేద్యాలు, హారతులతో ఉత్సవాలను నిర్వహించిన నిర్వాహకులు చివరి గురువారం గంగమ్మ ఒడిలోకి గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలువినాయక చవితి సందర్భంగా ప్రతిష్ఠించిన గణనాథునికి తొమ్మిది



రోజుల పాటు ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని వివిధ రకాల పుష్పాలు, అలంకరణలతో ప్రత్యేకంగా ముస్తాబు చేసి భక్తులను ఆకట్టుకున్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించడంతో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గణనాథుని దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ భక్తులకు వివిధ రకాల నైవేద్యాలను సమర్పించి అనంతరం ప్రసాదాలను పంపిణీ చేశారు. చిన్నారులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొనడంతో జగ్గయ్యపేట రోడ్డులో తొమ్మిది రోజుల పాటు సందడి నెలకొంది.




## శాభాష్...... పోలీస్ సార్

**డీజేల నియంత్రణకై ఉక్కుపాదం.... సక్సెస్**

**పల్లెల్లో ప్రశాంత వాతావరణంలో వినాయకుని నిమజ్జనాలు...**

**.డోలో..సన్నాయి డప్పులతో హోరెత్తించిన నిమజ్జనాలు..**

**చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 25**



వినాయక చవితి నిమజ్జన వేడుకల పేరు తో పల్లెల్లో పెద్ద ఎత్తున డీజే లు పెట్టి పలువురుని భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా రాజకీయాలకు తెర లేపి అల్లార్లు సృష్టించే ఆఖతాయిల కు పోలీస్ బాస్ చరమశంఖం పూరించారు ... మండల వ్యాప్తంగా డీజేల ను నిషేధించి ప్రశాంత వాతావరణంలో గణేష్ శోభాయాత్ర నిర్వహించడంతో పలువురు మహిళా భక్తులు ఎస్సై సేవలు కొనియాడారు ఎస్సై గజ్జెల నరేష్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న 26 గ్రామాలలో వినాయకుని నిమజ్జనం వేడుకలను శాంతి భద్రతల మధ్య ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో కొనసాగాయి ఇంతకుముందు గ్రామాల్లో వాస్తవానికి దేవుడు పేరుతో రాజకీయాలు చేసి హింసాత్మక అనేక గొడవలు అల్లర్లు జరుగుతుండేవి సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడ కూడా ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా శుభాభిమానంగా వినాయక యాత్ర కొనసాగటంతో... ఎస్సై గజ్జల నరేష్ ను..నువ్వు దేవుడివయ్యా.... నువ్వు చల్లంగా ఉండాలంటూ... అంతా నీ చాలువేనయ్యా...అంటూ పెద్ద ఎత్తున మహిళలు ప్రముఖులు మేధవులు వివిధ రాజకీయ పార్టీ నేతలు ఎస్ఐ సేవలు పట్ల హర్ష వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా అనేక గ్రామలో ఎస్ఐను సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు... ఏది ఏమైనాప్పటికీ మండలం లో డీజే లో నియంత్రణలో పోలీసు ఉక్కు పాదం మోపడంతో సక్సెస్ గా ఎటువంటి వివాదాలకు తావు లేకుండా వినాయక నిమజ్జనాలు పూర్తవటం విశేషం

## భక్తిశ్రద్ధలతో మహా అన్నదాన కార్యక్రమం

**ముదిగొండ ప్రభాతవార్త :**



వల్లభి గ్రామంలోని రామాలయంలో గణేశ్ నవరాత్రుల సందర్భంగా గణేశ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ పొట్ల వెంకట ప్రసాద్ ప్రారంభించారు. గణేశ్ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గణేశ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమం సందడిగా సాగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామ ఉపసర్పంచ్ ఏనుగుల రమేష్, ఏనుగుల బాబురావు, ఏనుగుల వెంకటేశ్వర్లు, ఏనుగుల వెంకటలక్ష్మి, బొమ్మలింగయ్య, ఏనుగుల ఉపేందర్, ఏనుగుల సాయి, సాముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం విజయవంతమైంది.

## తావు కుటుంబానికి ఆర్థిక సహాయం

**కామేపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామానికి చెంది న లూనావత్ తావు అనారోగ్య కారణాలతో ఇటీ వల మృతి చెందారు. దీంతో వారి కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం ను గమనించిన నాయక్ తండా ఉద్యోగ, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో తావు సతీ మణి లూనావత్ బుజ్జి కి రూ.15,500 ను గు రువారం ఆర్థిక సాయం గా అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయం చేసిన ఉద్యోగస్తులు రవి కుమార్, రమేష్,



ఎల్.కృష్ణ, బాసు, వంశీ, సురేందర్, బాలు, మోతిలాల్ ,జనార్దన్, కవిత, పార్వతి, మోహన్, సుమన్, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల లో నిలిచిన వర్షపు నీటిని తొలగించిన సర్పంచ్,

**కామేపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో రహదారులకు ఇరువైపులా నిలిచిపోయిన వర్షపు నీటిని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం తొలగించారు. సైడ్ కాలువలు తీసి పక్కకు మళ్ళించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లూసీ మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వర్షాకాలం దృష్ట్యా నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి కేంద్రీకృత నిర్ధారణ సేవలు

**పాథాలజీ విభాగం ద్వారా వేలాది మందికి సకాలంలో వైద్య నిర్ధారణ**

**కేన్సర్ స్క్రీనింగ్ నుంచి హిమోగ్లోబిన్ సంబంధిత వ్యాధుల గుర్తింపు వరకు విస్తృత సేవలు**

**ఖమ్మంవైద్య విభాగం , సెప్టెంబర్ 24(ప్రభాత వార్త )**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలనే లక్ష ్యంతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ నిరంతర పర్యవేక్షణ, డిప్యూటీ సీఎం, జిల్లాకు చెందిన మంత్రులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఫాలోఅప్‌తో ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగి కేంద్రీకృత వైద్య సేవలు విస్తరిస్తున్నాయి. ఇందులో భాగంగా ఆసుపత్రిలోని పాథాలజీ విభాగం రోగులకు సకాలంలో, ఖచ్చితమైన నిర్ధారణ అందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. సైటోపాథాలజీ, హిస్టోపాథాలజీ, హీమటాలజీ, క్లినికల్ పాథాలజీ, బాడీ ఫ్లూయిడ్ సైటాలజీ తదితర విభాగాల్లో అందుతున్న పరీక్షల ద్వారా వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం, సరైన చికిత్సా విధానాన్ని నిర్ణయించడం, అవసరమైనప్పుడు ప్రత్యేక వైద్య కేంద్రాలకు రిఫర్ చేయడం, తదుపరి ఫాలోఅప్‌ను కొనసాగించడం సాధ్యమవుతున్నది.

**2026లో 1.78 లక్షలకు పైగా నిర్ధారణ సేవలు:**

ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఖమ్మంలోని పాథాలజీ విభాగం 2026 సంవత్సరంలో ఇప్పటివరకు పెద్ద సంఖ్యలో నిర్ధారణ పరీక్షలను నిర్వహించింది.

**హీమటాలజీ సేవలు:..**

హీమటాలజీ విభాగం ద్వారా రక్త సంబంధిత వ్యాధుల నిర్ధారణకు అవసరమైన వివిధ పరీక్షలు నిర్వహిస్తున్నారు. సిబిపి 65 వేల 964, హెచ్.బి. 65 వేల 964, బి.టి. 8 వేల 100, సిటి. 8 వేల 100, బ్లడ్ గ్రూపింగ్ 12 వేల 400, మొత్తం లక్ష 60 వేల 528 పరీక్షలు నిర్వహించడం జరిగింది. రక్తహీనత, రక్త సంబంధిత ఇతర సమస్యల గుర్తింపుతో పాటు రోగుల చికిత్సకు అవసరమైన ప్రాథమిక సమాచారాన్ని ఈ పరీక్షలు అందిస్తున్నాయి.




**క్లినికల్ పాథాలజీ సేవలు:..**

బాడీ ఫ్లూయిడ్స్, మూత్రం తదితర నమూనాల ఆధారంగా వ్యాధులను గుర్తించేందుకు క్లినికల్ పాథాలజీ విభాగం సేవలు అందిస్తున్నది. బాడీ ఫ్లూయిడ్ సెల్ కౌంట్ 15 వేల 200, సిమెన్ అనాలిసిస్ 7, సియుఈ పరీక్షలు 180, మొత్తం 15 వేల 306 చేయడం జరిగింది.

**కేన్సర్ ముందస్తు గుర్తింపులో సైటాలజీ సేవలు:..**

కేన్సర్, ఇతర వ్యాధులను ప్రారంభ దశలో గుర్తించడంలో సైటోపాథాలజీ విభాగం కీలకంగా పనిచేస్తున్నది. ఎఫ్ఎన్ఏసి 901, పాప్ స్మియర్ 902, ఫ్లూయిడ్ సైటాలజీ 210, మొత్తం 2013 పరీక్షలు చేయడం జరిగింది. శరీరంలోని వివిధ ప్రాంతాల్లో కనిపించే గడ్డలను మూల్యాంకనం చేసేందుకు ఎఫ్.ఎన్.ఏసి పరీక్ష విస్తృతంగా ఉపయోగపడుతోంది. గడ్డలను గుర్తించడంలో ఇది సహాయపడుతుంది అని, ముఖ్యంగా రొమ్ము గడ్డలు, లింఫ్ నోడ్స్ , తదితర ప్రాంతాల్లో వ్యాధి స్వభావాన్ని అంచనా వేయడానికి ఈ పరీక్ష ఉపయోగకరంగా ఉంటుంది. గర్భాశయ ముఖద్వార కేన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించేందుకు పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. సర్వికల్ కణాల్లో అసాధారణ మార్పులను గుర్తించడం ద్వారా తదుపరి వైద్య మూల్యాంకనం, అవసరమైన చికిత్సకు మార్గదర్శకత్వం లభిస్తుంది. అదేవిధంగా ప్లూరల్ ఫ్లూయిడ్ వంటి శరీర ద్రవాల సైటాలజీ పరీక్షల ద్వారా ఇన్‌ఫ్లమేటరీ, ఇన్ఫెక్షన్, మాలిగ్నెంట్ ప్రక్రియలను గుర్తించేందుకు సహకరిస్తోంది. అవసరమైన క్లినికల్ పరిస్థితుల్లో బిఏఎల్ నమూనాలను కూడా పరిశీలిస్తున్నారు.

**హిస్టోపాథాలజీ ద్వారా కణజాల ఆధారిత నిర్ధారణ:...**

**బయాప్సీ - 550 పరీక్షలను నిర్వహించారు.**

వివిధ క్లినికల్, శస్త్రచికిత్స విభాగాల నుంచి వచ్చే బయాప్సీ, శస్త్రచికిత్స నమూనాలను హిస్టోపాథాలజీ విభాగం సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలించి ఖచ్చితమైన కణజాల ఆధారిత నిర్ధారణను అందిస్తోంది. సర్వికల్ బయాప్సీల ద్వారా సిన్ 2, సిన్ 3 వంటి అధిక స్థాయి గాయాలను గుర్తించడం, ఇన్వేసివ్ కేన్సర్ ఉన్నదీ లేనిదీ నిర్ధారించడం సాధ్యమవుతోంది. అవసరమైన రోగులను ప్రత్యేక కేన్సర్ వైద్య సేవల కోసం తగిన కేంద్రాలకు రిఫర్ చేస్తున్నారు. అదేవిధంగా అసాధారణ గర్భాశయ రక్తస్రావం వంటి పరిస్థితుల్లో ఎండోమెట్రియల్ బయాప్సీలను పరిశీలించి హైపర్‌ప్లాసియా, అటిపికల్ మార్పులు, ఎండోమెట్రియల్ కేన్సర్ వంటి పరిస్థితులను గుర్తించేందుకు సహాయపడు తున్నారు. చర్మం, మృదుకణజాల గాయాలకు సంబంధించిన పంచ్, ఎక్సిషన్ బయాప్సీలను కూడా పరిశీలిస్తూ ఇన్‌ఫ్లమేటరీ, ఇన్ఫెక్షనల్, సౌమ్య, మాలిగ్నెంట్ గాయాలను వేరు చేసి నిర్ధారణకు సహకరిస్తున్నారు.

**పిల్లలు, యువతలో హిమోగ్లోబిన్ సంబంధిత వ్యాధుల గుర్తింపు:...**

పెరిఫెరల్ బ్లడ్ స్మియర్ పరీక్ష ద్వారా ఎర్ర రక్త కణాలు, తెల్ల రక్త కణాలు, ప్లేట్లెట్ల ఆకృతి, సంఖ్యలోని అసాధారణతలను గుర్తించేందుకు అవకాశం ఉంటుంది. ప్రత్యేకించి పిల్లలు, యువతలో థలసేమియా, సికిల్ సెల్ వ్యాధి వంటి వంశపారంపర్య హీమోగ్లోబినోపతీలను అనుమానించి నప్పుడు తదుపరి హిమోగ్లోబిన్ విశ్లేషణకు మార్గం సుగమమవుతోంది. అవసరమైన సందర్భాల్లో హెచ్ పి ఎల్ సి వంటి ప్రత్యేక పరీక్షల ద్వారా మరింత మూల్యాంకనం చేయడంతో సకాలంలో నిర్ధారణ, కౌన్సెలింగ్, ఫాలోఅప్ నిర్వహణకు అవకాశం కలుగుతోంది.

**నిర్ధారణ నుంచి చికిత్స వరకు సమగ్ర రోగి సంరక్షణ:..**

పాథాలజీ విభాగం అందిస్తున్న సేవలు కేవలం పరీక్షలు, నివేదికలకే పరిమితం కాకుండా రోగి చికిత్సా ప్రక్రియలో కీలక భాగంగా పనిచేస్తున్నాయి. పరీక్షల ఫలితాల ఆధారంగా వైద్యులు సకాలంలో చికిత్సా నిర్ణయాలు తీసుకోవడం, అవసరమైన నప్పుడు ఇతర విభాగాలకు రిఫర్ చేయడం, ప్రత్యేక వైద్య సేవలు అందించడం, రోగుల ఫాలోఅప్‌ను కొనసాగించడం సాధ్యమవుతోంది. కేన్సర్ అనుమానిత కేసుల్లో అవసరమైన తదుపరి హిస్టోపాథాలజీ పరీక్షలు, గైనకాలజీ సంబంధిత కేసుల్లో సర్వికల్ బయాప్సీలు, రక్త సంబంధిత వ్యాధుల్లో హీమటాలజీ పరీక్షలు వంటి సేవలన్నీ ఒకే ప్రభుత్వ వైద్య వ్యవస్థలో అందుబాటులో ఉండటం రోగులకు ఎంతో ఉపయోగకరంగా మారింది. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ప్రభుత్వ వైద్య సేవల నాణ్యతను నిరంతరం సమీక్షి స్తూ, అవసరమైన సౌకర్యాలు, పరీక్షలు, సిబ్బంది సమన్వయం, రోగులకు సకాలంలో సేవలు అందేలా చర్యలు చేపడుతున్నారు. డిప్యూటీ సిఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లాకు చెందిన మంత్రులు జిల్లా ప్రభుత్వ వైద్య సేవల బలోపేతంపై నిరంతరం ఫాలోఅప్ చేస్తూ అవసరమైన అంశాలపై దిశానిర్దేశం చేస్తున్నారు. దీంతో ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని పాథాలజీ విభాగం స్క్రీనింగ్, ప్రారంభ దశలో వ్యాధుల గుర్తింపు, ఖచ్చితమైన నిర్ధారణ, చికిత్సా ప్రణాళిక, రిఫరల్, ఫాలోఅప్ వంటి అన్ని దశల్లో రోగి కేంద్రీకృత సేవలను అందిస్తూ ప్రభుత్వ వైద్య వ్యవస్థలో కీలక విభాగంగా నిలుస్తోంది.

# జర్నలిస్టులకు అండగా నిలబడే దమ్మున్న యూనియన్ టిజెఫ్‌దే

**వచ్చే నెల మొదటి వారంలో ఖమ్మం డివిజన్ మహాసభలు**

**టీజెఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి**

**ఖమ్మం సెప్టెంబర్ 24, ప్రభాత వార్త:**




జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా టీజెఫ్ అండగా ఉంటుందని, జర్నలిస్టుల కోసం నిలబడి కలబడే దమ్మున్న జర్నలిస్ట్ యూనియన్ టీజెఫ్ దే అని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీజెఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) నగర కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రెస్ క్లబ్ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చిర్రా రవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసిన చరిత్ర తమ యూనియన్ దేనని , కష్టాల్లో ఉన్న వారికి ఆర్థిక సహాయం చేయడంతో పాటు కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో జర్నలిస్టులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల కోసం రాజీ లేని పోరాటాలు చేసిన ఘనత తమదే అన్నారు. వచ్చే నెల మొదటి వారంలో టి జె ఎఫ్ ఖమ్మం డివిజన్ మహాసభలు ఖమ్మంలో నిర్వహిస్తున్నామని, ఈ సభలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టు మిత్రులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ యూనియన్ నుంచి వి5 బ్యూరో ఇన్చార్జ్ కె. విజన్ ఆంధ్ర బ్యూరో ఇన్చార్జ్ రామకృష్ణ, అశోక్, నాగేశ్వరరావు తదితరులు టీజేఎఫ్ యూనియన్ లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, అక్రిడేషన్ కమిటీ సభ్యులు నాగరాజు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు య లమందల జగదీష్, కరీష అశోక్, ఫోటోగ్రాఫర్ రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి టిక్కీ గోపి, ఉపాధ్యక్షులు పి. పానకాలరావు, ముత్యాల కోటేశ్వరరావు, పులి శ్రీను, రేపాక యాదగిరి, హుస్సేన్, సహాయ కార్యదర్శులు బోనగిరి యాదగిరి ఉల్లోజు రమేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, రవీందర్, మీడియా ఇన్చార్జ్ తిరుపతిరావు, మహిళా ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, రోజా, మాధవి, కిరణ్మయి, శ్రీదేవి, నాగలక్ష్మి, సీనియర్ నాయకులు ఉత్కంఠం శ్రీను, సాయి కళ్యాణ్, ఎన్ టి వి సాయి, గౌరీ శంకర్, గోవింద్, నాగ శేఖర్, పెంటి వెంకటేశ్వర్లు, రవి, లింగయ్య, నరసింహ రావు, భద్రం, రాంబాబు, లక్ష్మణ్, వెంకన్న, నాగరాజు, కూరపాటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# పాములేరు వాగుపై రూ.5 కోట్లతో కొత్త వంతెన

**అధికారులతో సమీక్షా నిర్వహించిన జారే ఆదినారాయణ**

**ములకలపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**



మండలంలోని రాజుపేట కంపగూడెం క్రాస్ రోడ్డు సమీపంలోని పాములేరు వాగుపై కూలిపోయిన వంతెనను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం పరిశీలించారు. వంతెన కూలిపోవడంతో ఏర్పడిన రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రజల రాకపోకలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూ.5 కోట్ల నిధులతో నూతన వంతెన నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో సత్యనారాయణ, ఆర్అండ్‌బీ డీఈ విశ్వనాథ్, ఎస్సై మధు ప్రసాద్, విద్యుత్ శాఖ ఏఈ నరేష్‌కుమార్‌లతో రవాణా, భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. భారీ వాహనాలను పాల్వంచ వైపు సత్తుపల్లి మీదుగా మళ్లించగా, కార్లు, ద్విచక్ర వాహనాలను మాదారం, అన్నపురెడ్డిపల్లి, బుగ్గపాడు మీదుగా దమ్మపేటకు వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. దమ్మపేట నుంచి వచ్చే వాహనాలను కంపగూడెం అడ్డరోడ్డు, తిమ్మంపేట, బూర్గంపాడు మీదుగా పాల్వంచకు మళ్లించారు. రవాణా వ్యవస్థ పునరుద్ధరించే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జహీర్, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, మాజీ సర్పంచ్ కారం సుధీర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పాలకుర్తి సుమిత్ తదితరులు పాల్గొన్నారు.




# గణనాథుడి లడ్డూ లక్షణంగా లక్ష రూపాయలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 24:**

మొండికుంట రామాలయం వద్ద నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శ్రీ గణనాథుడికి సమర్పించిన 36 కిలోల లడ్డూ ప్రసాదం వేలం పాటలో రికార్డు ధర పలికింది. భక్తుల సమక్షంలో నిర్వహించిన వేలం పాటలో ఈ లడ్డూ ఏకంగా రూ.1,00,116 ధరకు చేరింది. మొండికుంట గ్రామ ఉపసర్పంచ్ చలమల్ల శివారెడ్డి రూ.1,00,116కు లడ్డూను వేలంలో కైవసం చేసుకున్నారు. దీంతో గణనాథుడి లడ్డూ వేలం పట్ల భక్తుల్లో ఉత్సాహం నెలకొంది. గణనాథుడి ప్రసాదం చేతికి వస్తే అది



కేవలం లడ్డూ కాదు, స్వామివారి ఆశీస్సులు అనే భక్తి భావంతో భక్తులు ఉత్సాహంగా వేలం పాటలో పాల్గొన్నారు. లడ్డు ప్రసాదం చేజిక్కించుకోవడం కోసం పోటా పోటీగా జరిగిన ఈ వేలంపాటలో చివరకు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ చలమల్ల శివారెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. లడ్డూ వేలం పాటలో భారీ ధర పలకడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. మొండికుంటలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఈ లడ్డూ వేలం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అశ్వాపురం మండలంలో అత్యధిక ధర పలికిన లడ్డూ వేలంగా ఇది నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# మణుగూరు బీటీపీఎస్ వద్ద బిఆర్ఎస్ ధర్నా

### కాంగ్రెస్ అసమర్ధతతోనే కరెంటు కోతలుమాజీ మంత్రి పువ్వాడ, మాజీ ఎమ్మెల్యే రేగా ఆగ్రహం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 24:**

మణుగూరులో గురువారం భద్రాది థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్ ) సందర్శనకు వచ్చిన బిఆర్ఎస్ బృందాన్ని జెన్కో, పోలీస్ అధికారులు గేటు వద్దే అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్వహణపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బిఆర్ఎస్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్, మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆధ్వర్యంలో ప్లాంట్ ఎదుట ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా పువ్వాడ అజయ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని జెన్కో ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి పూర్తి సామర్ధంతో జరగడం





లేదని, దానికి గల సాంకేతిక కారణాలు తెలుసుకునేందుకే తాము ప్లాంట్ సందర్శనకు వచ్చామని తెలిపారు. కేసిఆర్ పాలనలో విద్యుత్ సామర్థ్యాన్ని 780 మెగావాట్ల నుంచి 19,000 మెగావాట్లకు పెంచి అప్పగిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం తమ అసమర్ధ పాలనతో మళ్లీ పాత రోజులను తీసుకువచ్చి కరెంటు కోతలకు కారణమవుతోందని మండిపడ్డారు.

పేపర్‌పై 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు చూపిస్తున్నా, ప్లాంట్‌లో బొగ్గు లేదని అధికారులే తేల్చారన్నారు. నాణ్యమైన బొగ్గును వేరే రాష్ట్రాలకు తరలిస్తూ, మన ప్లాంట్లను నిలిపివేస్తున్నారని విమర్శించారు. ప్లాంట్ల సాంకేతిక సమస్యలు, బొగ్గు నిల్వలపై విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క తక్షణమే రివ్యూ చేయాలని, రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన బొగ్గు మరియు అంతరాయం లేని విద్యుత్‌ను అందించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా, పినపాక నియోజకవర్గం, అన్ని మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 24:**

కొత్తగూడెం ప్రభుత్వ ఐటీఐలో 198284 బ్యాచ్‌కు చెందిన మోటార్ మెకానిక్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం కొత్తగూడెంలోని హోటల్ లేపాక్షిలో ఘనంగా నిర్వహించినట్లు గురువారం తెలిపారు. సుమారు 42 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత సహచర విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకోవడం విశేషం.

వివిధ ప్రాంతాలు, వివిధ శాఖలతో పాటు సింగరేణి, ఆర్టీసీ వంటి సంస్థలలో సుదీర్ఘ కాలం సేవలుందించి ఉద్యోగ విరమణ పొందిన పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు, ట్రైనింగ్ ఆఫీసర్ బి. శ్యామ్ సుందర్‌ను



శాలువా, పూలదండలు, మెమొంటోతో ఘనంగా సత్కరించి, వారి ఆశీస్సులు అందుకున్నారు. తొలుత

అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పూర్వ విద్యార్థులు తమ సంతోషాన్ని పంచుకున్నట్లు వారు తెలిపారు.

# న్యాయవాదులపై పోలీసుల దాడిని ఖండించిన ఐఎల్‌యూ

### బాధ్యులపై కేసులు నమోదు చేసి వృత్తిపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**

అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో జూనియర్ న్యాయవాదులపై జరిగినట్లు ఆరోపిస్తున్న దాడిని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐఎల్‌యూ) నాయకులు తీవ్రంగా ఖండించారు. సెప్టెంబర్ 23న జూనియర్ న్యాయవాదులు షేక్ అకీబ్ జునైద్, ఫిజా షా యాంటిసిపేటరీ బెయిల్ ఆర్డర్ అమలు కోసం ఓ ముద్దాయిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లిన సమయంలో ఘటన చోటుచేసుకుందని తెలిపారు. ముద్దాయిని లాకప్‌లో ఉంచి పోలీసులు భౌతికంగా దాడి చేస్తున్నారని ప్రశ్నించిన న్యాయవాదులను బెదిరించడంతో పాటు, ఘటనను వీడియో తీస్తుండగా వారి సెల్‌ఫోన్లను ధ్వంసం చేశారని ఐఎల్‌యూ నాయకులు ఆరోపించారు. ఈ ఘటనపై ఐఎల్‌యూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు జే. శివరాం ప్రసాద్, రాష్ట్ర సభ్యుడు రమేష్‌కుమార్ మక్కడ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎం.వి. ప్రసాదరావు, అధ్యక్షుడు కె. కిషన్‌రావు, ప్రధాన కార్యదర్శి కె. పురుషోత్తంరావు తదితరులు తీవ్రంగా ఖండించారు.

## బ్రిడ్జిపై భారీ గోతులు పట్టించుకోని ప్రభుత్వం: రేగా కాంతారావు

**పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 24.**



మండల పరిధిలోని మణుగూరు ఏటూరునాగారం ఐలాపురం బ్రిడ్జి వద్ద ప్రధాన రహదారిపై పెద్ద గోతులు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డితో కలిసి అయన గురువారం బ్రిడ్జి ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. బ్రిడ్జిపై రహదారి దెబ్బతినడంతో ఇనుప సువ్వలు బయటకు వచ్చి ప్రమాదకరంగా మారిన పరిస్థితిని పరిశీలించారు. నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రేగా కాంతారావు విమర్శించారు. వెంటనే బ్రిడ్జిపై ఏర్పడిన గోతులను పూడ్చి, మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మారెళ్లపాడు లిఫ్ట్ ప్రారంభోత్సవం విజయవంతం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 24:**

మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, నియోజకవర్గ ప్రజలకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన గురువారం విలేకరుల తో మాట్లాడారు. మంత్రుల పర్యటనను జయప్రదం చేయడంలో ప్రతి ఒక్కరూ చూపిన సహకారం, సమన్వయం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని రైతులకు పుష్కలంగా సాగునీరు అందుతుందని, వ్యవసాయ రంగం మరింత పురోగమిస్తుందని ఆయన తెలిపారు.

## వర్షపు నీటితో నిండిన ప్రాంతం లో తక్షణ చర్యలు

**కామేపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామం లో భారీ వర్షానికి పలు ప్రాంతాలలో రోడ్లు వర్షపు నీటితో నిండి పోయాయి. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ ఆరేం అచ్చమ్మ వెంటనే స్పందించి ప్రజలకు



ఇబ్బందులు కలగ కుండా నిలిచిపోయిన వర్షపు నీటిని తొలగించేం దుకు చర్యలు చేపట్టారు. సిబ్బందితో నీటిని బయటకు పంపించే పనులను దగ్గరుండి చేపట్టారు. ప్రజల సమస్యలను గుర్తించి అత్యవసర పరిస్థితుల్లో స్పందిస్తూ పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం పట్ల గ్రామస్థులు సర్పంచ్ ని గురువారం అభినందిం చారు. ప్రజల సమస్య తన సమస్యగా భావించి ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్న సర్పంచ్ ఆర్నే అచ్చమ్మ కృషి ప్రశంసనీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.



# ముక్తార్ పాషా ఆశయాల సాధనకు పోరాడాలి

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:



పీడిత ప్రజల విముక్తి కోసం జీవితాంతం పోరాడిన కామ్రేడ్ ముక్తార్ పాషా ఆశయాల సాధన కోసం ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అశోక్ పిలుపునిచ్చారు. కామ్రేడ్ ముక్తార్ పాషా ఆరో వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాషా ప్రజా ఉద్యమానికి చేసిన సేవలను గుర్తుచేశారు. 2020 సెప్టెంబర్ 24న కరోనా మహమ్మారితో ముక్తార్ పాషా మృతి చెందారని, ఆయన మరణించి ఆరేళ్లు కావస్తున్నా ప్రజా విముక్తి కోసం ఆయన సాగించిన పోరాటం, నిర్మించిన ఉద్యమం, నమ్మిన విప్లవ సిద్ధాంతాలు నేటికీ స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని అశోక్ పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతం, క్రమశిక్షణకు కట్టుబడి జీవితాంతం పీడిత ప్రజల పక్షాన నిలిచిన పాషా జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు. విప్లవ విద్యార్థి ఉద్యమం నుంచి కార్మిక ఉద్యమంలోకి వచ్చిన ముక్తార్ పాషా టైల్స్, రైస్ మిల్లులు, సింగరేణి, హమాలీ, ఇటుక బట్టీలు, భవన నిర్మాణ తదితర రంగాల్లోని కార్మికులను సంఘటితం చేశారని తెలిపారు. యాజమాన్యాల దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తుచేశారు. గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమంతో పాటు ఉమ్మడి ఖమ్మం-వరంగల్ ఏజెన్సీ ఉద్యమాల్లోనూ ముక్తార్ పాషా కీలక భూమిక పోషించారని అన్నారు. అనేక నిర్బంధాలను ఎదుర్కొంటూనే పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కార్మిక, కర్షక, పీడిత ప్రజల సమస్యలపై ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శులు సనప పొమ్మయ్య, భానోత్ ఊక్లా, తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వై. బోగుల శ్రీను, వంగూరి వెంకన్న, సాంబయ్య, పాషా, ఎం. శేఖర్, పీవైఎల్ తెలంగాణ రాష్ట్ర నాయకుడు భూక్య శివనాయక్, సర్వయ్య, వెంకన్న, పాపారావు, లక్ష్మయ్య, కుంజ నరసక్క, సాయిరామ్, సక్రు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితులకు ఉచిత వృత్తి శిక్షణ

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:



భూనిర్వాసితులకు ఉచిత వృత్తి విద్యా కోర్సుల్లో ప్రాధాన్యత కల్పించి, వారు స్వయం ఉపాధి పొందేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు వి. రమ సూచించారు. 2026-27 సంవత్సరానికి ఇల్లందు ఏరియాలో నిర్వహించనున్న ఉచిత వృత్తి విద్యా కోర్సులపై వైసీఓఏ క్లబ్, 24 ఏరియాలో సేవా సభ్యులు, ట్రైనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వి. రమ మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలోని భూనిర్వాసితులందరికీ ఉచిత వృత్తి శిక్షణ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూములు కోల్పోయిన వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి, వారి వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేయడంతో పాటు ఆర్థికంగా స్థిరపడేందుకు సింగరేణి సేవా సమితి ద్వారా సహకారం అందించాలన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. 2026-27 సంవత్సరానికి ఫ్యాషన్ డిజైనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ డీటీపీ తదితర ఉచిత వృత్తి శిక్షణా కోర్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా కోర్సుల్లో ప్రావీణ్యం ఉండి, శిక్షణ ఇవ్వగల సామర్థ్యం కలిగిన ఆసక్తిగల యువతులు ఈ నెల 28వ తేదీలోపు జీఎం కార్యాలయంలోని సింగరేణి సేవా సమితి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. కార్యక్రమంలో సేవా సమితి కోఆర్డినేటింగ్ ఆఫీసర్ జి. సుధాకర్, సేవా సెక్రటరీ ఎల్. సులక్షణ, సేవా సభ్యులు, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ వాహనాన్ని ఢీకొన్న లారీ

### ఎస్సై, డ్రైవర్ కు తీవ్ర గాయాలు

### - ఆసుపత్రిలో పరామర్శించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.



రాత్రి పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ వాహనాన్ని లారీ ఢీకొన్న ఘటనలో ఎస్సైతో పాటు పోలీస్ వాహన డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీస్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీశ్ పరిస్థితి నిలకడగా వుంది, డ్రైవర్ కొత్తపల్లి రాకేష్ కు మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు

.విషయం తెలుసుకున్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ రాత్రి ఆసుపత్రికి చేరుకుని గాయపడిన ఎస్సై, డ్రైవర్‌ను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం రాకేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. విధినిర్వహణ లో భాగంగా రాత్రి పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకోవడం పట్ల పోలీస్ కమిషనర్ విచారం వ్యక్తం చేశారు. గాయపడిన సిబ్బంది త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బుధవారం అర్ధరాత్రి పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు నుంచి ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు చేపల లోడుతో వెళ్తున్న తిశి16గిబీ6179 నంబర్ గల లారీ తిరుమలాయపాలెం గ్రామ శివారులోని భవానీ హోటల్ సమీపంలో ఎదురుగా వస్తున్న పోలీస్ వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. లారీ డ్రైవర్ షేక్ రసూల్ (65) వాహనాన్ని వేగంగా నడుపుతూ ఢీకొట్టినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తెలిసింది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. లారీ డ్రైవర్‌పై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునేలా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.








## వినాయక లడ్డూను కైవసం చేసుకున్న వైస్ చైర్మన్

ఇల్లందు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:



ఇల్లందు అంబజార్ నెహ్రూ చౌక్‌లో హమాలీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం నిర్వహించిన లడ్డూ వేలం కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పెండేల రాజు పాల్గొని వినాయక లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పెండేల రాజు మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు తన కుటుంబంపై, ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. హమాలీల ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం సభ్యులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రాకపోకలు బంద్... స్తంభించిన జనజీవనం

కల్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవా ర

_భారీ వర్షాల కారణంగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గాను మండల పరిధిలోని తాళ్లూరు, వెంకటాపురం మధ్య ఉన్న ఊర చెరువు అలుగుప్రవహిస్తూ ఉండటంతో తాళ్లూరు మరియు వెంకటాపురం మధ్య రాకపోకలు స్తంభించుకోవడంతో కల్లూరు మండలం కు తాళ్లూరుకు రాకపోకలు నిలిచిపోయాయి. దీనివలన వారు ప్రయాణాలను వాయిదా వేసుకున్నారు. భారీ వర్షాలు పడినప్పుడల్లా ఇదే విధంగా ఇబ్బంది పడాల్సి వస్తుందని పాలకులకు ఎన్నిసార్లు విన్న మించిన పట్టించుకోవడంలేదని మా గ్రామ ప్రజల బాధలు వారికి చెవిలో పడటం లేదని ప్రతి సంవత్సరం భారీ వర్షాలకు ఇదేవిధంగా ఇబ్బందులు పాలవుతున్నామని అత్యవసరమైతే ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి దేవరపల్లి మీదుగా కల్లూరు రావాల్సి వస్తుందని మా ఇబ్బందులు ఎవరు పట్టించుకుంటారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాలు టైం లో అలుగు ఆగు ప్రవహిస్తూ ఉండటంతో మండలం కు మూడు నాలుగు రోజులు పాటు తెగ తెంపులు చేసుకోవాల్సి వస్తుందని ఎన్ని ప్రభుత్వాలు మారినా మా రాకపోకల్లో సహకరించే వారు ఎవరూ లేరని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ప్రభుత్వ పాలకులు పరిశీలించి ఆలోచించి వంతెనను మంజూరు చేసి సహకరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు .ఇదే మార్గంలో కల్లూరు వయా పోచవరం, వెంకటాపురం, మీదుగా పుణ్యక్షేత్రమైన నెమలి ప్రయాణాలు ఎక్కువగా కొనసాగిస్తుంటారని ఈ సమయంలో అకస్మాత్తుగా భారీ వర్షంతో అలుగు వాగు ప్రవహిస్తూ ఉండటం వలన నిత్యవసరాలకు ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామస్తులు తెలుపుతున్నారు .ఈ సమస్యను ఎన్నో సంవత్సరాలు నుంచిగత ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాలకు విన్నవించిన పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. అదేవిధంగా మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న చెరువులు అలుగులు ప్రవహిస్తూ ఉన్నవి మండలంలోని చంద్రుపట్ల ,చెన్నూరు, వెంకటాపురం ,చిన్న కోరుకొండి ,వెన్నవల్లి, పెద్ద కోరుకొండి, రావికంపాడు ,ఎర్ర బోయినపల్లి ,పోచవరం, తదితర గ్రామాల చెరువులకు అలుగులు పడి ప్రవహిస్తున్నవి ప్రజలు పారే నీటి వైపు వెళ్ళవద్దని అధికారులు ప్రజలను హెచ్చరించారు.

# గుర్వాయిగూడెంలో టోర్నడో బీభత్సవం

## నేల మట్టమైన తోటలు!!

దమ్మపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జగ్గారం పంచాయతీ పరిధిలోని గుర్వాయిగుడెం గ్రామంలో టోర్నడో బీభత్సం సృష్టించింది. అకస్మాత్తుగా వీచిన బలమైన గాలులు, టోర్నడో ప్రభావంతో గ్రామ పరిసరాల్లోని పంట తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా మామిడి, జీడి, పత్తి, పామాయిల్ తోటల్లోభారీగా నష్టం జరిగినట్లు రైతులు తెలిపారు. బలమైన గాలుల ధాటికి పలు చెట్లు నేలకొరిగాయి. మామిడి, జీడి తోటల్లో కొమ్మలు విరిగిపడడంతో పాటు పామాయిల్ చెట్లు కూడా దెబ్బతిన్నాయి. పత్తి పంట సైతం గాలుల ప్రభావానికి నష్టపోయినట్లు రైతులు పేర్కొన్నారు. ఏళ్ల తరబడి పంట తోటలను పెంచుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులకు ఒక్కసారిగా వచ్చిన టోర్నడో తీవ్ర ఆందోళన కలిగించింది. పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యం రూపంలో నష్టం వాటిల్లడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే గ్రామంలో పర్యటించి పంట నష్టాన్ని పరిశీలించి, సమగ్రంగా నష్టం అంచనా వేయాలని రైతులు కోరుతున్నారు. దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం





అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఏళ్ల తరబడి పంట తోటలను పెంచుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులకు ఒక్కసారిగా వచ్చిన టర్నడో తీవ్ర ఆందోళన కలిగించింది. పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యంరూపంలో నష్టం వాటిల్లడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## వరద బాధితులకు అండగా బిఆర్ఎస్ నేతలు



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల భారీ వర్షాలకు మండలంలోని నారాయణపురంలో గుండె సౌజన్య, కూతాడి నాగమణి ఇళ్ల నీట మునిగి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న వారికి బిఆర్ఎస్ నేతలు అండగా నిలిచారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ నాయకులు కాసాని పద్మ చంద్రమోహన్, కౌన్సిలర్ డాక్టర్ ఉదయ జ్యోతి ప్రసాద్‌లు వెంటనే స్పందించి ఆ రెండు కుటుంబాలకు అండగా నిలిచారు. వారి ఆదేశాల మేరకు స్థానిక నాయకులు జక్కుల రాంబాబు, కొలూరి నరేష్, కాటూరి నాగు, జక్కుల సందీప్, కాండ్రుకొండ శ్రీనివాస్, పల్లెల శివల ద్వారా బాధిత కుటుంబాలకు రైస్ బ్యాగులు, కూరగాయలు, నూనె ప్యాకెట్లు వంటి నిత్యావసర సరుకులను అందజేసి వీడియో కాల్ ద్వారా బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

## వ్యవసాయ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవం



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

స్థానిక వ్యవసాయ కళాశాలలో గురువారం జాతీయ సేవా పథకం దినోత్సవంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ మాట్లాడుతూ ప్రతివిద్యార్థి తన చదువుతోపాటు దేశ సేవలో భాగంగా మన వ్యవసాయ విద్యార్థులు రైతులకు అత్యంత చేరువగా ఉండి రైతులకు పంటలపై సాంకేతిక సూచనలు, సలహాలు అందజేస్తూ రైతుల యొక్క అభ్యున్నతికి పాటుపడితే ఇది జాతీయ సేవా పథకంలో భాగంగా పనిచేసినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, ఎనఎసఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## పాములేరు వంతెనను పరిశీలించిన పైడి



దమ్మపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు పాములేరు వంతెనను అధికారులతో కలిసి మాజీ జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోయ్యల అచ్యుతరావు, సిపిఐ జిల్లా నాయకులు నరాటి ప్రసాద్‌లు గురువారం పరిశీలించారు. అక్కడి పరిస్థితిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ఫోన్ ద్వారా వివరించారు. వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల ఫోన్‌లోనే ఆర్ అండ్ బీ అధికారులతో మాట్లాడి, తాత్కాలికంగా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని, శాశ్వత వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆరఅండ్‌బీ డీఈ, ఈఈ, ఎసఈ, జేఈ లను ఆదేశించారు. పాల్వంచ దమ్మపేట మధ్య భారీ వాహనాలను సత్తుపల్లి మీదుగా, చిన్న వాహనాలను మాదారం, అన్నపురెడ్డిపల్లి, బుగ్గపాడు మీదుగా మళ్లించారు. త్వరలోనే వంతెన నిర్మాణం చేయిస్తామని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

## దెబ్బతిన్న ఇళ్ళను సందర్శించిన సిపిఎం నాయకులు



దమ్మపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

ఏడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లను గురువారం జమేదార బంజరు, దమ్మపేట నెమలిపేట నల్లకుంట గ్రామాలలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్, మురహరి రఘు సందర్శించి బాధితులను పరామర్శించారు. నెమలి పేట నల్లకుంట గ్రామంల్లో 30 సంవత్సరాలు క్రితం కట్టిన కాలనీ ఇల్లు కురుస్తుండటంతో తమ సామాన్లు పక్కకు పెట్టి వాసాలాలలో గిరిజనులు బిక్కుబిక్కుమంటూ కాలం వెలదీస్తున్నారని అన్నారు. ఈ గ్రామాల్లో ప్రతి వర్షాకాలంలో గిరిజనులు ఇంటి సమస్యలతో బాధ పడుతున్నప్పటికీ వీళ్ళ సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని అన్నారు. నెమలి పేట కింది బజారులో రహదారులు బురదమయం అయ్యాయని గ్రామస్తులు నడవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దెబ్బతిన్న ఇళ్ల స్థానంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఎస్టీ హాస్టల్ కు నూతన భవనం మంజూరు చేయాలని సీసీ రోడ్లు తక్షణమే మంజూరు చేయాలని ఇల్లు ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇల్లు మంజూరు చేయాలని దోమలు ఈగలు రాకుండా శానిటేషన్ పనులు చేయించాలని కోరారు.



## విఘ్నేశ్వరుని లడ్డూ వేలం పాటలో రూ.41,500



దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

సీతారాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని కోదండ రామాలయం సమీపంలో ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరుని లడ్డూ వేలం పాటను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేలం పాటలో కోలా హుస్సేన్ రూ.41,500కు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. వేలం పాట కార్యక్రమంలో జల్లిపల్లి కిషోర్, హేమద్రి సత్యనారాయణ, తోట రాంబాబు, జల్లిపల్లి శ్రీనివాసరావు, నెల్లూరు సత్యనారాయణ, అడప సాంబశివరావుతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విఘ్నేశ్వరుని లడ్డూను వేలం పాటలో దక్కించుకున్న కోలా హుస్సేన్‌కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

మందలపల్లి గ్రామానికి చెందిన రాయల వెంకటేశ్వరరావు అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న గౌతమ్ బుద్ధ సేవా సమితి సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. సమితి సభ్యులు పొలుడుగుల అబ్బులు, ఎస్కే అజీమ్, రొయ్యల కుమార్ మృతుడి ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన గౌతమ్ బుద్ధ సేవా సమితి సభ్యులను గ్రామస్థులు అభినందించారు.

## ప్రారంభమైన అంకంపాలెం గిరిజన బాలికల కళాశాల అడ్మిషన్‌లు

దమ్మపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

మండలంలోని అంకంపాలెం గిరిజన బాలికల జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ షేక్ బీజాంబీ ఓ ప్రకటనలో తెలిపారు. అంకంపాలెం లో గల తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో 20262027 విద్యా సంవత్సరానికి గిరిజన ప్రాంత విద్యార్థినిలకు ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. కావున అర్హత కలిగిన గిరిజన విద్యార్థినులు నిర్ణీత గడువులోపు కాలేజీ కి వచ్చి 26వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఖాళీలు వివరాలు ఎంపీసీ గ్రూప్ 3, సీఈసీ గ్రూప్ 7, ఎచఈసీ గ్రూప్ 7 సీట్లు అందుబాటులో ఉన్నాయని దరఖాస్తు చేసిన విద్యార్థినులు అవసరమైన అన్ని ధ్రువపత్రాలతో సమయానికి కళాశాలలో హాజరు కావాలని, వివరాలకు 9490957285 సంప్రదించాలన్నారు.

# సింగరేణి మినరల్ వాటర్ ప్లాంట్లు ప్రారంభించండి

**బీజేపీ డిమాండ్**

**సత్తుపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**

సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజల కు దాహార్తినితీర్చడానికి సింగరేణి సౌజన్యంతో గ్రామాల్లో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ లు నిరుపయోగంగా పడి ఉన్నాయని వెంటనే వాటిని ప్రారంభించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. సత్తుపల్లి విరాట్‌నగర్ కాలనీ సమీపంలో, సింగరేణి ప్రాజెక్ట్ కార్యాలయం ఎదురుగా సింగరేణి సంస్థ సౌజన్యంతో నిర్మించిన ఆరు మినరల్ వాటర్ ప్లాంట్లు ప్రారంభానికి నోచుకోకుండా నిరుపయోగంగాఉండటంపై బిజెపి నాయకులు తీవ్ర ఆక్షేపణచేస్తున్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎన్నో లక్షల రూపాయలు ఖర్చు చేసి



నిర్మించిన ఈ మినరల్ వాటర్ ప్లాంట్లను ఇప్పటి వరకు ప్రారంభించకపోవడం బాధాకరమని వారు పేర్కొంటున్నారు. ఈ ప్లాంట్లు అందుబాటులోకి వస్తే విరాట్‌నగర్, వెంగళరావునగర్, జలగంనగర్, ద్వారకాపురినగర్ కాలనీల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందనితెలిపారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలుగా ఉన్న ఈ నాలుగు కాలనీల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న సమయంలో, నిర్మాణం పూర్తయిన మినరల్ వాటర్ ప్లాంట్లు నిరుపయోగంగా ఉండటం ఆవేదన కలిగించే విషయమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు స్పందించి మినరల్ వాటర్ ప్లాంట్లను వెంటనే ప్రారంభించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని భారతీయ జనతా పార్టీ తరపునబీజేపీ సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు భానోత్ విజయ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మందా శివ, మాజీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, సత్తుపల్లి బీజేవైఎం పట్టణ అధ్యక్షులు తెనాలి అశోక్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి మందా సందీప్ లు డిమాండ్ చేస్తున్నారు.




## వర్షాలు తగ్గేంత వరకు ప్రజలు బయటకు రావద్దు

**అధికారులను అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే**

**సత్తుపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**



బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం ప్రభావం మూలంగా గత రెండు రోజుల నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా ఎడతెరపి లేకుండాకురుస్తున్న వర్షాలు ప్రభావం మూలంగా చెరువులు, కుంటలు, వాగులు, వంకలు పొంగిప్రవహించే అవకాశం ఉన్నందున ప్రజలు వర్షాలు తగ్గేంత వరకు బయటకు రావద్దని, నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కోరారు. నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి, వేంసూరు , పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, మండలాలకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు తుఫాన్ ప్రభావం తగ్గేంతవరకుసమన్వయంతో పనిచేసి ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. వాతావరణ శాఖ సూచనల మేరకు ఈ వర్షాభావ పరిస్థితులు మరో రెండు రోజులు పాటు ఉండే అవకాశం ఉందని వెల్లడించటంతో ప్రజలు అత్యవసర పరిస్థితులు అయితేనే తప్ప ఇళ్ల నుంచి నుంచి ఎవరో బయటకు రావద్దని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ, రెవిన్యూ, పోలీస్, అటవీశాఖ, విద్యాశాఖ, నీటిపారుదల శాఖ, సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద కోరుతున్నారు. తీవ్రమైన గాలి తో పాటు వర్షాలు కురుస్తుండటంతో, మూగజీవాలకు కానీ మనుషులకు గాని ఎవరికి ఎలాంటి నష్టాలు జరగకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

# సత్తుపల్లి పట్టణంలో గణనాథులు ఊరేగింపు

**హాజరై పూజలు చేసిన ఎమ్మెల్యే**

**ఊరేగింపులో వివిధ వేషధారణలతో కళాకారులు**

**సత్తుపల్లి సెప్టెంబర్ 24 ప్రభాత వార్త**



గణేష్ నవరాత్రుల సందర్భంగా సత్తుపల్లి మున్సిపాలిటీలో నిర్వాహకులు ఏర్పాటుచేసిన వివిధ మండపాలలో గణనాథులు నవరాత్రులు అత్యంత వైభవంగా పూజల జరుపుకున్నారు. చివరి రోజైన గురువారం మున్సిపాలిటీలోని హనుమాన్ నగర్ లో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం, జె.వి.ఆర్ పార్క్ సమీపంలో శ్రీ ప్రసన్న గణపతి మండపం, ఎన్టీఆర్ కాలనీలో, కృషి బైపాస్ రోడ్డు ఏం సూర్ రోడ్డు పాత ఖానా, నేతాజీ రోడ్డు కాలనీలో, పాటు వివిధ వార్డులలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాల్లోని ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, తోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రహానా కమల్ పాషా, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



ఓవైపు ఎడతెరపిలేని వర్షాలు కురుస్తున్నప్పటికీ లెక్కచేయకుండా గొడుగులు సహాయంతో గణనాథులను ఎమ్మెల్యే దర్శించుకుని పూజలు చేయడం విశేషం. అనంతరం నిర్వాహకులు గణనాథుల్ని ప్రత్యేక ట్రాక్టర్ల పై ఊరేగింపుగా పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఊరేగింపులు ముందు బాగాన మహిళల కోలాటం నృత్యాలు కళాకారులతో వివిధ వేషధారణలతో డాన్సులు, బ్యాండ్ మేళాలతో కోలాహలంగా గణనాథుల్ని ఊరేగించి మున్సిపాలిటీలోని తామరచెరువు వద్ద , మరికొన్ని బేతుపల్లి చెరువులో గణనాథుల్ని నిమజ్జనం చేయడం జరిగింది. ఈ ఊరేగింపులో జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, కౌన్సిలర్స్ తోట సుజల రాణి, వీరవాడ అపర్ణ నాగభూషణం, దూదిపాల రాంబాబు, మందపాటి ప్రభాకర్ రెడ్డి, పలు కౌన్సిలర్ల తో పాటు పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, మొరిశెట్టి సాంబశివరావు, గణేష్ మండపాలు నిర్వాకులు హాజరు కాగా, గణేష్ నిమజ్జన ఊరేగింపులలోఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా ముందు జాగ్రత్తగా సిఐ తుమ్మలపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జెవిఆర్ ఓపెన్ కాస్ట్ కార్మికులకు ఇన్సెంటివ్ ఇవ్వాలి

**ఏఐటీయూసీ**

**సత్తుపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**



సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని ప్రతినెల జెవిఆర్ ఓపెన్ కాస్ట్ లో అధికోత్పత్తి కి దోహద దోహద పడుతున్నటువంటి కార్మికులకు ఇచ్చే ఇన్సెంటివ్ ఈనెల ఉత్పత్తి 165!! కంటే ఎక్కువ వచ్చినప్పటికీ ఇన్సెంటివ్ రాకపోవడం వల్ల కార్మికులు నిరుత్సాహానికి లోన్ అవుతున్నారు. కానీ మునుముందు నిర్దేశించిన లక్ష్యాలు రావాలంటే కార్మికులకు ఇచ్చే అటువంటి ప్రోత్సాహక ఇన్సెంటివ్ను ఇవ్వాలని ఎస్ ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాస్ కి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)ఆధ్వర్యంలో గురువారం మెమొరాణం ఇవ్వడం జరిగినది. దీనికి ఎస్ ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాస్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోసత్తుపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు ధారా భీమయ్య, జె వి ఆర్ ఫిట్ కార్యదర్శిజినరసింహారావు, బుగ్గ సుధాకర్, వీరభద్రు, కోటేశ్వరరావు, కిరణ్ , తేజస్ ,తదితరులు పాల్గొన్నారు.

# జేవిఆర్ఓసిఈపీ ఆపరేటర్లకు ప్లేడే మస్టర్ యాడ్ చేయాలి

**జీఎం పర్సనల్ (ఐఆర్ !! పీఎం)**

**నుకలిసిన ఏరియా వైస్ ప్రెసిడెంట్**

**సత్తుపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**

మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ డా. జనక్ ప్రసాద్ సూచన మేరకు సత్తుపల్లి ఏరియాలోని జేవీఆర్ ఓసీలో పనిచేస్తున్న 61 మంది ఈపీ ఆపరేటర్లకు 2026 ఫిబ్రవరి 1న ప్రత్యేక అనుమతితో నిర్వహించిన ప్లేడేకు సంబంధించిన మస్టర్‌ను వెంటనే యాడ్ చేయాలని కోరుతూ కార్పొరేట్ జీఎం పర్సనల్ (ఐఆర్ !! పీఎం) జి. వెంకట కిరణ్ కుమార్‌కు సత్తుపల్లి ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సంవత్సరం యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను పరిగణనలోకి తీసుకుని, సంబంధిత వారంలో నాలుగు మస్టర్లు ఉండాల్సి ఉండగా



మూడు మస్టర్లు మాత్రమే ఉన్న కార్మికులకు ప్రత్యేక అనుమతితో ప్లేడే నిర్వహించడం జరిగింది. ఈ మేరకు జేవీఆర్ ఓసీలో పనిచేస్తున్న 61 మంది ఈపీ ఆపరేటర్లకు 2026 ఫిబ్రవరి 1న నిర్వహించిన ప్లేడే మస్టర్ ఇప్పటివరకు యాడ్ కాలేదన్నారు. ఈ విషయానికి సంబంధించి జేవీఆర్ ఓసీ యాజమాన్యం ద్వారా సంబంధిత నోటీస్ కూడా పంపించడం జరిగింది. అయినప్పటికీ ఇప్పటివరకు ప్లేడే మస్టర్ యాడ్ చేయకపోవడంతో, 61 మంది ఈపీ ఆపరేటర్లకు న్యాయం చేయాలని కోరుతూ కోటేశ్వరరావు వినతిపత్రం అందజేశారు. ప్రత్యేక అనుమతితో నిర్వహించిన 2026 ఫిబ్రవరి 1 ప్లేడేకు సంబంధించిన మస్టర్‌ను 61 మంది ఈపీ ఆపరేటర్లకు వెంటనే యాడ్ చేసి, వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై జీఎం వెంకట కిరణ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ, ప్లేడే మస్టర్‌ను వెంటనే యాడ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, కిష్టారం ఓసీ ఫిట్ సెక్రటరీ షణ్ముఖ చారి, ఇక్బాల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## 30 లోపు రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోండి

**రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే సబ్సిడీ పథకాలు రావు**

**కల్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** :మండలంలోని రైతులు ఈ నెల 30వ తేదీలోపు రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ అధికారి ఎం. రూప బుధవారం ఒక ప్రకటనలో కోరారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీ పథకాలు, ఎరువులు, బ్యాంకు రుణాలు తదితర ప్రయోజనాలు పొందలేరని తెలిపారు. రైతులు తప్పనిసరిగా ఫార్మర్ ఐడీ పొందాలని, ఏఈఓల వద్ద, మీసేవ, సీఎస్సీ కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 22వ తేదీతో గడువు ముగిసినప్పటికీ రైతుల ప్రయోజనం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ నెల 30వ తేదీ వరకు గడువు పొడిగించిందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రైతులు ఫార్మర్ రిజిష్టర్ చేయించకుంటే అన్ని బంద్...!

## ఈనెల 30 తో ముగుస్తున్న గడువు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**

రైతులు ఫార్మర్ రిజిష్టర్ చేయించకపోతే అన్ని బంద్ చేయనున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి దనసరి పుల్లయ్య వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య మాట్లాడుతూ రైతులకు పంట కొనుగోలు తో పాటు, ఎరువుల విక్రయాలు ఇతరత్రా సేవలకు వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. జిల్లాలో 77.862. మంది రైతులకు గాను ఇంకా 76 వేల మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోలేదని చెప్పారు. వీరికి సమస్యలు తలెత్తకుండా వెంటనే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ఈ నెల 30వ తేదీ లోపు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించకపోతే వారికి రాయితీలు రావని తెలిపారు. రైతాంగంకు 761.6



యం.యం. నీటి శాతం అవసరం కాగా ఇప్పటి వరకు 532.4 యం.యం. శాతం వర్షం కురిసిందన్నారు. ఇంకా రెండు రోజులు ఇలా వర్షాలు కురిస్తే మిగిలిన 30 శాతంతో జిల్లాకు నీరు సరిపోతుందన్నారు. 18 మండలాలలో నీటి శాతం తక్కువగా ఉందన్నారు. కల్లూరు, కామేపల్లి, తల్లాడ మండలాలలో సాధారణ స్థితికి చేరిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 378 గ్రామాలలో డిజిటల్ సర్వే 50 శాతం వరకు పూర్తి చేశామని మరో 15 రోజులలో సర్వేను పూర్తి చేస్తామన్నారు. సర్వే విషయం పై రైతులకు మెస్సెజ్ వస్తుందన్నారు. తప్పులు ఉంటే 72 గంటలలో సరిదిద్దుతారని ఆయన చెప్పారు. జిల్లాలో 2,30,397 ఎకరాలలో వరి, 2, 35,637 ఎకరాలలో పత్తి, 30,169 ఎకరాలలో పెసర, 682 ఎకరాలలో కందులు, 333 ఎకరాలలో మినుములు, 1246 ఎకరాలలో చెరుకు ఇతరత్రా పంటలు కలిపి మొత్తం 5.40 లక్షల ఎకరాలలో పంటలు సాగులో ఉన్నట్లు తెలిపారు. ఈ వర్షాలు వలన అన్ని పంటలు సేఫ్ గా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో గత ఏడాది కంటే యూరియాను అధికంగా పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. గతేడాది 32.405 యం.టీ.లు వినియోగిస్తే ఈ సీజన్ ఇప్పటి వరకు 39,618 యం.టీ. లను రైతులు అందించినట్లు తెలిపారు. యూరియాకు డోకాలేదన్నారు. వర్షాల పట్ల రైతులు అప్రమతంగా ఉండాలని సూచించారు. పొలాలలో నీరు నిల్వ లేకుండా తొలిగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ పాల్గొన్నారు.

# వర్షంతో ప్రజల అనేక అవస్థలు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**

గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వలన నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ప్రజలు అనేక అవస్థలు పడ్డారు. బుధవారం రాత్రి నుంచి గురువారం వరకు కురిసిన వర్షంకు మంగాపురంతండా లో భూక్యా శివాజీ కి చెందిన ఇళ్లు శిధిలావస్థలో ఉండటంతో పై కప్పు కూలింది. దీంతో ఇంటిలో ఉన్న సామాన్లు తడిసి ముద్దెయ్యాయి. దీంతో ఆ కుటుంబం బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీనన్తున్నాయి. మండలం లోని నాచేపల్లిమంగాపురం గ్రామాల మధ్య రహదారి పై చెట్టు విరిగి పడటంతో రాకపోకలకు అంతరాయం కలగకుండా తక్షణమే చర్యలు చేపట్టారు. వివిధ గ్రామాలలో వర్షాలకు ప్రజలకు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు స్థానిక పంచాయతీ అధికారులను ఆదేశించారు. నాచేపల్లి రహదారి లో నిలిచిన రాకపోకల పై నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అప్రమతం చేశారు. చెట్లు తొలిగింపు పనులను పరిశీలించారు. మండలం లోని పలు కార్యాలయాలు, రహదారులు వర్షంకు తడిసి చిత్తడిగా మారాయి. చెరువుమాధారం చెరువు అలుగు పోసేందుకు చేరువలో ఉంది.





# జోరు వానలో గణేష్ నిమజ్జనం..



**కూసుమంచి, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త )**

: జీళ్ళ చెరువు గ్రామంలోని ఊరచెరువు వద్ద ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జనం ఘాట్ ను ఎంపీడీఓ జశ్వంత్ కుమార్ గురువారం పర్యవేక్షించారు..బుధవారం అర్థరాత్రి వరకు నిమజ్జనం కొనసాగిందన్నారు. ఆర్నాబ్ తుఫాన్ కారణంగా కురుస్తున్న జోరువానలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సుమారు 70విగ్రహాలు నిమజ్జనం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ నిమజ్జనం ప్రక్రియలో ప్రత్యక్షంగా పాల్గొని విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీఓ



అభినందించారు. గురువారం జరగాల్సి న కార్యక్రమం విజవంతం చేయాలని సూచించారు. మిగతా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీళ్ళ చెరువు సర్పంచ్ ఐతగాని వెంకటరమణ, ఐతగాని నాగేశ్వరరావు, జీళ్ళ చెరువు సెక్రటరీ రాజేష్, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, వైద్యారోగ్య శాఖ సిబ్బంది, ఫైర్, పోలీస్, రెవిన్యూ తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# భోజనం నాణ్యత విషయంలో రాజీ పడొద్దు

## ప్రభుత్వ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసీల్దార్

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :**

ప్రభుత్వ వసతి గృహాల తీరు పై తరచూ విమర్శలు వస్తున్న వేళ నేలకొండపల్లి మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్ గురువారం ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా నేలకొండపల్లి ప్రభుత్వ వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. నేరుగా వంట గదిలోకి వెళ్లి బియ్యం, కూరగాయల నాణ్యతను, నిల్వలను పరిశీలించారు. తాను అధికారి అని చెప్పకుండా విద్యార్థులతో కలిసి ఒకే వరుసలో కూర్చుని భోజనం



చేశారు. భోజనం రుచి, నాణ్యతను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హాస్టల్ సిబ్బందికి మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్ పలు కీలక ఆదేశాలు ఇచ్చారు. భోజనం నాణ్యత విషయంలో ఏ మాత్రం రాజీ పడొద్దు. పిల్లల ఆరోగ్యమే ముఖ్యమంత్రి చెప్పారు. మెనూ కచ్చితంగా పాటించాలని చెప్పారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారమే ప్రతిరోజూ విద్యార్థులకు ఆహారం అందించాలని చెప్పారు. వసతి గృహంలో ఉన్న ఇంటి వద్ద ఉన్నామనే భావన కలిగేలా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన చెప్పారు. మండ లతహసీల్దార్ ఆకస్మిక తనిఖీ, విద్యార్థులతో కలిసి భోజనం చేయడం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.




# శభాష్ సీతారాములు

## రోడ్డు పై విరిగిపడిన చెట్లను తొలగించిన చైర్మన్

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**



ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు అని ఎదురు చూడకుండా తనకు తానుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రహదారి పై విరిగి అడ్డంగా పడిన చెట్లను తొలగించి ప్రజల వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా శ్రమదానంతో పని చేసిన నేలకొండపల్లి ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు కృషిని మూడు గ్రామాల ప్రజలు అభినందనలతో ముంచెత్తుతున్నారు. బుధవారం రాత్రి నుంచి గురువారం వరకు నిరంతరాయంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, ఈదురు గాలులకు నేలకొండపల్లి మండలం లోని నాచేపల్లి మంగాపురంతండా గ్రామాల మధ్య గల కొత్తకొత్తూరు గ్రామ సమీపంలో రహదారి పై భారీ చెట్లు విరిగి రోడ్డు పై అడ్డంగా పడ్డాయి. దీంతో మూడు గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వాహనదారులు, రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఈ విషయం తెలిసిన వెంటనే గురువారం ఉదయం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు హుటా హుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎవరి కోసం ఎదురుచూడకుండా, స్థానికులతో కలిసి ఆయన స్వయంగా రంగం లోకి దిగి రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లను తొలగించారు. దీంతో గంటల వ్యవధి లోనే రహదారి పై రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి. ప్రజల కోసం నేనున్నానంటూ సకాలంలో స్పందించిన నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు సేవలను నాచేపల్లి, మంగాపురంతండా, కొత్తకొత్తూరు గ్రామాల ప్రజలు ఖిశెభాష్ఖి సీతారాములు అంటూ అభినందిస్తున్నారు.

# చేయూత పై విచారణ

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**

మండలం లోని వివిధ గ్రామాలలో చేయుత పథకం లబ్ధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను గురువారం గెజిటెడ్ అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. మంగాపురంతండాలో విద్యాశాఖాధికారి బీ,చలపతిరావు విచారణ చేపట్టారు. ఆర్థిక పరిస్థితి, భూమి వాహానాలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు. పరిశీలన విచారణ వివరాలను ప్రత్యేక యాప్ లో నమోదు చేసి కలెక్టర్ లాగిన్‌కు పంపిస్తారు. కొత్తకొత్తూరు గ్రామంలో మండల డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, ముజ్జుగూడెం గ్రామంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, కట్టుకాచారం గ్రామంలో మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్ లు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. ఆన్లైన్ లో ఫింఛన్ కోసం దరఖాస్తు లకు ప్రత్యేక సాఫ్ట్వేర్ లో అనుసంధానం చేస్తున్నారు. రిమార్కు కాలమ్ లో అభ్యంతరాలను పరిశీలించి వారికి ఫింఛన్ పొందేందుకు అర్హత ఉందా?.. లేదా అనే విషయం తెలుసుకుంటున్నారు.

# ఎస్ఐ జగదీశ్ ను పరామర్శించిన కొమ్ము ప్రసాద్

**కూసుమంచి, సెప్టెంబర్ 24(ప్రభాతవార్త ) :**

వినాయక నిమజ్జనం సందర్భంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసు వాహనాన్ని లారీ ఢీకొన్న ఘటనలో తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్‌తో పాటు డ్రైవర్ కొత్తపల్లి రాకేష్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం గురువారం రాత్రి ఒంటిగంట సమయంలో ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై తిరుమలాయపాలెం పరిసర ప్రాంతంలోని భవాని హోటల్ సమీపంలో చోటుచేసుకుంది. పెట్రోలింగ్‌లో ఉన్న పోలీసు వాహనాన్ని వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొనడంతో ఎస్సై జగదీష్, ప్రైవేట్ డ్రైవర్ రాకేష్ గాయపడ్డారు. వెంటనే క్షతగాత్రులను ఖమ్మం పట్టణంలోని స్తంభాద్రి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు కొమ్ము ప్రసాద్ స్తంభాద్రి ఆసుపత్రికి చేరుకుని ఎస్సై జగదీష్, డ్రైవర్ రాకేష్‌లను పరామర్శించారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం ఉన్నత స్థాయి ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకోవాలని ప్రసాద్ కోరారు.

# భారీ వర్షాలు.. అప్రమత్తంగా ఉండండి!

**గోదావరి పెరిగే అవకాశం**

**అత్యవసరమైతేనే ప్రయాణాలు**

**ప్రజలకు సబ్‌కలెక్టర్ హెచ్చరిక**



భద్రాచలం, సెప్టెంబర్ 24(ప్రభాతవార్త): భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో భద్రాచలం డివిజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ సూచించారు. గోదావరి నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప అనవసర ప్రయాణాలు చేయవద్దన్నారు. చెరువులు, కుంటలు, కాలువలు, వాగులు, నదులు, ఇతర నీటి వనరుల వద్దకు వెళ్లొద్దని సూచించారు. చేపల వేట, ఈత, స్నానం కోసం నీటిలోకి దిగడం పూర్తిగా నివారించాలన్నారు. పిల్లలు నీటి వనరుల వైపు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. లోతట్టు ప్రాంతాలు, కాజ్‌వేలు, నీరు ప్రవహించే రహదారుల వద్ద అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తెగిపడిన విద్యుత్ తీగలు, స్తంభాలకు దూరంగా ఉండాలని, ఈదురుగాలులతో కూడిన వర్షం సమయంలో చెట్ల కింద నిలబడవద్దని సూచించారు. అధికారులు జారీ చేసే సూచనలు, ఆదేశాలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సబ్ కలెక్టర్ కోరారు.

# సబ్ కలెక్టర్ కోర్టుకి వెనకకుంట పంచాయితీ

**వెనక కుంట చెరువు పై రైతులతో**

**చర్చించిన సబ్ కలెక్టర్**

**రైతుల సమస్యలపై సానుకూలంగా**

**స్పందించిన సబ్ కలెక్టర్**



సత్తుపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

సత్తుపల్లి మండలం పాకలగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురంలో తాత ముత్తాతల నుంచి ఉన్న వెనక కుంట భూభాగం విషయంలో రెండు రాష్ట్రాల కు చెందిన రైతుల లో వివాదం నెలకొంది. ఈ చెరువు పూర్తి తెలంగాణ రాష్ట్ర భూభాగంలో నెలకొని ఉంది. రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉండటంవల్ల ఈ చెరువు భూభాగం మాత్రం తెలంగాణలో ఉండగా చెరువును ఆంధ్ర ప్రాంతానికి చెందిన చింతంపల్లి వాసులు దొంగ పట్టాలతో ఆక్రమించు కొని అనుభవిస్తున్నారని తెలంగాణ రాష్ట్రానికి చెందిన పాకల గూడెం గ్రామ రైతులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తాత ముత్తాతల నుంచి పాకల గూడెం గ్రామపంచాయతీకి ఉన్న ఒకే ఒక్క ఈ వెనకకుంట చెరువు ద్వారా రైతులకు 120 ఎకరాల విస్తీర్ణం గల ఆయకట్టుకు సాగునీరు అందిస్తుందని ఇరిగేషన్ శాఖ వారి లెక్కల ప్రకారం తెలుస్తోంది. ఈ చెరువును మరింత అభివృద్ధి చేయాలని తెలుగుదేశం, బిఆర్ఎస్ ప్రభుత్వాలలో దాదాపు 50 లక్షల రూపాయలు మేరా ఖర్చు చేయడం జరిగిందని రైతులుపేర్కొంటున్నారు.లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కళ్ళకు కట్టినట్టు కనిపిస్తున్న ఈ వెనకుంట చెరువు రెవిన్యూ శాఖ అధికారులు మాత్రం మా రికార్డులు ఎక్కులేదని పేర్కొనటం తీవ్ర గందరగోళానికి నెలకొంది. నీటిపారుదల శాఖ అధికారులు సైతం ఎఫ్.టి.ఎల్ ప్రకారం 32 ఎకరాలు దీని విస్తీర్ణాన్ని గుర్తించిచుట్టూ ట్రెంచి కొట్టి ఉన్న విషయాన్ని లిఖితపూర్వకంగా రైతులకు ఇవ్వటం జరిగింది. ప్రభుత్వానికి సంబంధించిన నీటిపారుదల, రెవిన్యూ, ఈ రెండు శాఖ లలో ఒక శాఖ చెరువు ఉందని గుర్తిస్తుంటే, మరో శాఖ మా రికార్డుల్లో అసలు లేనేలేదు అనటం చాలా విచిత్రంగా ఉంది. ఏ శాఖను ,నమ్మాలా, ఏ శాఖ ను నమ్మకూడ దో కళ్ళకు కట్టినట్టు ప్రదేశంలో చెరువు కనిపిస్తుంటే ఈ విధంగా సంబంధిత అధికారులు చెప్పటం ఏమిటి అని రైతుల్లో సందిగ్ధం నెలకొంది.ఈ చెరువు గురించి రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభాతవార్త పలుసార్లు కథనాలు ప్రచురించడం జరిగింది.రైతులతో చర్చించిన సబ్ కలెక్టర్....సత్తుపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఐఏఎస్, తాసిల్దార్ పున్నం సత్యనారాయణ సమక్షంలో బుధవారం సాయంత్రం పాకలగూడెం గ్రామపంచాయతీ రైతులు, ఆంధ్రాకు చెందిన చింతంపల్లి గ్రామ రైతులతో వెనక కుంట వివాదంపై ఇరుపక్షాలకు చెందిన రైతుల దగ్గర ఉన్న ఆధారాలను పరిశీలించి చర్చించారు. వాస్తవంగా ఈరోజు చెరువు ను కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించాల్సి న ఉండగా వర్షం ప్రభావం మూలంగా వెళ్లలేక రెవెన్యూ కార్యాలయం లో రైతులతో చర్చించారు.పూర్వకాలం నుంచి వస్తున్న ఈ చెరువు 32 ఎకరాల విస్తీర్ణాన్ని సర్వే చేసి స్వాధీనం చేయమని పాకల గూడెం రైతులు సబ్ కలెక్టర్దృష్టికితీసుకొచ్చారు. ఆంధ్రకు చెందిన పదిమంది రైతులు కు20 ఎకరాలు ఈ చెరువుని దొంగ పట్టాలతో ఆక్రమించుకుందామని చేస్తున్నారని సమగ్ర సర్వే చేసి మా చెరువు మాకు స్వాధీనం చేయాలని సబ్ కలెక్టర్కువివరాలతోరైతులు అందించారు. మాకు గతం నుంచి పట్టాలు ఉన్నాయని ఆంధ్రకు చెందిన చింతంపల్లి వాసులు సబ్ కలెక్టర్కు వివరించారు. రైతుల సమస్యలు సానుకూలంగా విన్న సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పూర్తి స్థాయిలో చెరువును సమగ్రంగా సర్వే చేసి పట్టాలు ఇతర రాష్ట్రానికి చెందిన వారికి ఎలాగ వచ్చాయి అట్టి ప్రదేశ భూములు వారికి ఎక్కడ ఉన్నాయి రికార్డు ప్రకారం చూసి రైతులకు న్యాయం చేస్తామని ఆయన రైతులు కి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ప్రాధాన్యతా రంగాలకు రుణాలు వేగంగా మంజూరు చేయాలి

**ఖాతాదారులకు నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు**

**అందించాలి: డీఆర్వో పద్మావతి**

కొత్తగూడెం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:



జిల్లాలో బ్యాంకింగ్ సేవలను మరింత విస్తృతం చేసి, ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును వేగవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి బ్యాంకర్లను ఆదేశించారు. గురువారం ఐడీఓసీలో 2026-27 ఆర్థిక సంవత్సరపు తొలి త్రైమాసిక డీసీసీ, డీఎల్ఆర్‌సీ సమావేశం ఆమె అధ్యక్షతన జరిగింది. జూన్ 30 నాటికి జిల్లాలో ప్రాధాన్యతా రంగాలకు రూ.5,702.78 కోట్ల వార్షిక లక్ష్యానికి గాను రూ.1,578.08 కోట్లు, అంటే 27.67 శాతం రుణాలు మంజూరైనట్లు సమావేశంలో వెల్లడించారు. వ్యవసాయ రంగంలో రూ.4,591.84 కోట్ల లక్ష్యానికి రూ.1,148.87 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ.888.98 కోట్లకు రూ.403.10 కోట్ల మంజూరైనట్లు తెలిపారు. పీఎం సూర్యఘర్ పథకంలో 95.75 శాతం లక్ష్యం సాధించినట్లు వివరించారు. రైతులకు పంట రుణాల పునరుద్ధరణపై అవగాహన కల్పించి ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని పద్మావతి సూచించారు. రైతు భరోసా, ఆసరా పింఛన్లు వంటి సంక్షేమ పథకాల నిధులను ఇతర రుణాల బకాయిల పేరుతో నిలిపివేయరాదని బ్యాంకర్లను ఆదేశించారు. రైతులు, యువ పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాలకు అర్హత మేరకు సకాలంలో రుణాలు అందించాలని సూచించారు. సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, ఆర్బీఐ ఏజీఎం చిరంజీవి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ నాగరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# బై బై గణేశా.. భక్తిశ్రద్ధలతో గణనాథుల నిమజ్జనం

**జోరువానను సైతం లెక్కచేయకుండా**

**శోభాయాత్రలు..**

**గోదావరిలో గణనాథుల నిమజ్జనం**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథులకు గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. పలు గ్రామాలు, కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన అనంతరం గణనాథుల విగ్రహాలను శోభాయాత్రగా తరలించి భద్రాచలం గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. జోరుగా వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఉత్సాహం ఏమాత్రం తగ్గకుండా నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా గ్రామాల్లో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజున మండపాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు మండపాల వద్ద లడ్డూ ప్రసాద వేలంపాటలు కూడా నిర్వహించగా భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేలంపాట అనంతరం గణనాథుల విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు చేసి శోభాయాత్రకు సిద్ధం చేశారు. మండలంలోని నాగినేనిప్రోలు, నాయి బ్రాహ్మణ వీధిలో నాయి బ్రాహ్మణ వీధిలో, రెడ్డిపాలెం ప్రాంతంలో ముత్యాలమ్మ తల్లి యూత్ బాయ్స్, ఎస్సీ కాలనీ యూత్ బాయ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథులను శోభాయాత్రగా తరలించారు. అలాగే గొమ్మూరు కాలనీలో శ్రీకృష్ణ యూత్ బాయ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ఘనంగా శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనానికి తరలించారు.మండల కేంద్రంలోని ముదిరాజు బజార్‌లో కొలువుదీరిన గణనాథులకు కూడా తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన అనంతరం గణనాథుడిని శోభాయాత్రగా తరలించారు. ప్రధాన వీధుల మీదుగా సాగిన శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వర్షాన్ని లెక్కచేయని భక్తులుగణనాథుల



నిమజ్జనోత్సవం సందర్భంగా పలు ప్రాంతాల్లో వర్షం కురిసినప్పటికీ భక్తుల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. జోరువానను సైతం లెక్కచేయకుండా గణనాథుల వెంట శోభాయాత్రలో పాల్గొని భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. అనంతరం అన్ని విగ్రహాలను భద్రాచలం గోదావరి నది తీరానికి తరలించి సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేశారు.మండలంలోని పలు గ్రామాల్లో తొమ్మిది రోజుల పాటు సాగిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిమజ్జనంతో ముగిశాయి. గణనాథుల శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాలు భక్తి వాతావరణంలో ప్రశాంతంగా ముగియడంతో నిర్వాహకులు, భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

